



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 26 అక్టోబర్ 2025




# నిర్లక్ష్యానికి నిదర్శనం

-ఖమ్మం నగరపాలక అధికారుల నిర్లక్ష్యం ?

-కుంగిన స్లాబ్‌పొంచి ఉన్న పెను ప్రమాదం

ఖమ్మం, సూర్య ప్రతినిధి .

ఖమ్మం మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం నిలువెత్తున కనిపిస్తోంది.ఖమ్మం నగరం శాంతినర్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదుట రోడ్డు నెంబర్ 4 లో 2019 వ సంవత్సరం లో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు వెంట ఉన్న ఇండ్లను కూల్చి వేశారు.ఈ కూల్చివేతలో ఓ ఇంటి కింది భాగం ను పూర్తిగా కూల్చిన అధికారులు పై కప్పును(స్లాబ్) జేసిబి బొక్కెన్ తో కదిలియడంతో స్లాబ్ కూడా కుంగింది.అలా కుంగిన స్లాబ్ ఇప్పుడు ప్రమాదకరంగా మారింది.ఆ ఇంటి పక్కనే నివసిస్తున్న ప్రజలు స్లాబ్ ఎప్పుడు కూళుతుందోనని భయం గుప్పిట్లో బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారు.స్లాబ్ ఒక్కసారిగా కూలితే, ఆర్థిక,ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని...ఇప్పటి కైనా అధికారులు వెంటనే స్పందించి కుంగిన స్లాబ్ ను పూర్తిగా నేలమట్టం చేసి తమకు ప్రాణ హాని లేకుండా చూడాలని పక్క ఇండ్ల ప్రజలు ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్లాబ్ కుంగి ప్రాణ నష్టం జరిగిన తర్వాత అధికారులు మేలుకోకుండా... ముందస్తు చర్యలు చేపట్టి నివాస ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలని చుట్టుపక్కల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.డివిజన్ జవాన్,శానిటేషన్ ఇన్స్పెక్టర్, ఉన్నతాధికారులకు సమస్యను

2లో...



## తెలంగాణ నాయిబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎన్నిక...

ఖమ్మం (సూర్య బ్యూరో):

తెలంగాణ నాయిబ్రాహ్మణ సంఘం ఐక్యవేదిక ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులను రాష్ట్ర కమిటి శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా అధ్యక్షులుగా ఖమ్మం పట్టణానికి చెందిన నంద్యాల నరసింహారావు, కార్యదర్శిగా రావులపాటి శ్రీనివాస్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నరసింహారావు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడు తూ... జిల్లాలో నాయిబ్రాహ్మణుల సమస్యల పరిష్కారంకోసం ఆహర్నిషలు కృషి చేస్తామని తెలిపారు.అదే విధంగా ఇతరకార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకో వడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో జిల్లా మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతు ందన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు అభినందించారు.



నాయి బ్రాహ్మణ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నంద్యాల నాగేశ్వరరావు



నాయి బ్రాహ్మణ జిల్లా కార్యదర్శి రావులపాటి శ్రీనివాస్ రావు

## తాయిత్తుల తల్లాడ

2లో...



# అంబేద్కర్ నగర్ చుట్టూ సింగరేణి అసంపూర్తి పనులు

-సింగరేణి నిధులు ఇవ్వక కాంట్రాక్టర్ల ఫిరాయింపు.

-ప్రారంభించిన పనులకు మోక్షం ఎన్నడు..?

-నిరీక్షణలో కాలనీవాసులు.



2లో...

# వంద శాతం పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు

-ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యా యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నామని, పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని

2లో...

# తాయిత్తుల తల్లాడ

## -దెయ్యాలను వదిలిస్తాం..రోగాలను తగ్గిస్తాం
## -నిమ్మకాయలతో ఒకరు.. కొబ్బరి నూనెతో మరొకరు
## -తంత్రాల పేరుతో తాయిత్తులు
## -మంత్రాల పేరుతో మాయ చేస్తున్న కేటుగాళ్లు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

మనది ప్రపంచంలోనే అత్యంత జనాభా వున్న దేశం.అదే సమయంలో ఒకవైపు ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగమిస్తూ రోజు రోజుకీ తన జీవన ప్రమాణాలు పెంచుకుంటుంటే,మనదేశంలో మాత్రం మనిషి జీవన విధానం రోజు రోజుకీ సంక్షోభంలో పడిపోతుంది. ఇందులో ప్రజల అజ్ఞానం బలహీనతలు కారణమౌతున్నాయి.దీనికి ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గాల విధానాలు మరింత వూతమిస్తున్నాయి. మన రాజ్యాంగం ప్రకారం ప్రజలకు విద్యా,వైద్యం ప్రభుత్వం నిర్వహించవలసిన రంగాలు.పాలకుల విధానాల వలన ఈ దేశంలో నేడు దాదాపుగా ప్రైవేట్ వర్గాల దోపిడికి కంచుకోటలైయ్యాయి. రూపాయి విలువ నానాటికీ దిగజారడం మూలంగా ప్రజలకు అందుబాటులో వుండవలసిన విద్యా,వైద్యం నేడు కార్పొరేట్ శక్తుల విచ్చలవిడితనం వలన సామాన్యుల తమ దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ఈ దేశంలో పేద,దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఆసుపత్రిలో అడుగు పెట్టాలంటే ఆస్తులను అమ్ముకోవడమో అప్పులపాలవడమో తప్పనిసరి అవుతుంది.ముఖ్యంగా వైద్యరంగంలో శాస్త్ర సాంకేతిక రంగాలు కార్పొరేట్ శక్తుల పుణ్యమా అని నేడు సూడో సైంటిఫిక్ విధానాలతో ప్రజల ఆరోగ్య సమస్యలను విచ్చలవిడి దోపిడికి రాచమార్గంగా తయారు చేసుకుని అందినకాడికి దోచుకుంటుంటే,ప్రభుత్వ విధానాలు వీరికి బహాటంగానే సహకరిస్తున్నాయి.ఇదే అదనుగా మరోవైపు మరోరకంగా ప్రజలను దోచుకునే శక్తులు రకరకాలుగా విశ్వరూపాలు ప్రదర్శిస్తున్నాయి.ప్రజల బలహీనతలే పెట్టుబడిగా,వారి అజ్ఞానమే రాచమార్గంగా, దిక్కుమొక్కు లేని జనాన్ని మరో దిక్కుమాలిన వర్గాలు ప్రజలను పక్కదారి పట్టించి సొమ్ము చేసుకునే వృత్తిలో ప్రస్తుతం బిజీ బిజీగా వున్నాయి.వీటికి ప్రజల మత పరమైన నమ్మకాలు వేదికైయ్యాయి.

ఈ దేశంలో ప్రజల దైనందిన జీవితం ఏదోరకంగా ఏదో ఒక మతం ఆలంబనగా సాగుతుంది.ప్రజల అమాయకత్వం ఒకవైపు,వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మరోవైపు వెరసి ప్రజలు తమ ఈతిబాధలకు తేలికైన పరిష్కారాలవైపు అనివార్యంగా మళ్ళే పరిస్థితుల్లో వీటిని సొమ్ము చేసుకునే శక్తులు యిబ్బడి ముబ్బడిగా పుట్టగొడుగుల్లా దర్శనమిస్తున్నాయి.వీటికి ఎటువంటి పర్మిట్లూ అవసరం లేదు.దీనిపై ఎవరి అజమాయిషీ వుండదు.వీటికి ఎటువంటి స్కిల్ అవసరం లేదు.పెద్దగా పెట్టుబడి అవసరం లేదు.అవే తాయెత్తులు. హైదరాబాద్ బేగంబజార్లో కేజీల లెక్కన దొరికే ఈ తాయిత్తులే యిప్పుడు మంచి వ్యాపారం.వైద్యం కొనలేక దేవుళ్ళపై భారం వేసే సగటు సమస్యల బాధితులే వీరి వ్యాపారం. మనదేశంలో ముఖ్యంగా మూడు మతాల ప్రజలువున్నారు. వీరిలో ఎక్కువగాపేద వర్గాలే.ఈ దేశంలో పాలకుల ఏలుబడిలో ప్రజల జీవితం నానాటికీ దుర్భరంగా తయారౌతుంది.వ్యాపార వర్గాలపై సరైన నియంత్రణ లేని కారణంగా ప్రజల నిత్యావసర వస్తువులు కల్తీమయం.వాటిని వినియోగిస్తున్న ప్రజల శరీరం రోగాలమయం.ఏ ఆసుపత్రి చూసినా రకరకాల జబ్బుల పీడుతులే.మరోవైపు కార్పొరేట్ మాయాజాలం వలన లేని జబ్బులతో డబ్బులు వదిలించుకునే పీడితులు కూడా తక్కువేమీ లేరు.ఇటువంటి సందర్భంలో ప్రజలను ఫూల్స్ చేసి తేలికైన మార్గంలో,నిర్భయంగా దోచుకునే శక్తులు దేశంలో గ్రామగ్రామానా ఈ తయ్యిత్తుల పేరుతో జరిగే తతంగాలన్ని మొసపూరితమే.యివి రోజు రోజుకీ పోటీలు పడి ప్రజలను దోచుకునే పనిలో ఉన్నారు.దీనికి ఏ మత ధర్మాన్ని ఆ మతంలో వున్న అవకాశవాదులు వదలడం లేదు.హిందూ మతంలో వీటికి అనేక రాచమార్గాలు.ఈ మధ్య కోయదొరలు జ్యోతిష్యాలయాల పేరిట ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేస్తున్నారు.ప్రజలను రకరకాల భయాందోళనలకు గురిచేసి ప్రజల ఈతిబాధలకు పరిష్కారం చూపుతామని దోచుకునే సెక్షన్స్ పెరిగిపోయాయి.ప్రజల దైనందిన సమస్యలను దోచుకునే మార్గాలుగా మూఢవిశ్వాసాలు పెంచి పోషిస్తున్నారు.ఒకవైపు అనారోగ్య సమస్యలు మరోవైపు ఆర్థిక,కుటుంబ సమస్యలు వెరసి గంపగుత్తగా దోచుకునే శక్తులు విజృంభిస్తున్నాయి.ప్రజల అమాయకత్వం ఒకవైపు,వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మరోవైపు వెరసి ప్రజలు తమ ఈతిబాధలకు తేలికైన పరిష్కారాలవైపు అనివార్యంగా మళ్ళే పరిస్థితుల్లో వీటిని సొమ్ము చేసుకునే వృత్తిలో ప్రస్తుతం బిజీబిజీగా వున్నారు. మన తల్లాడ మండలం కూడా యిందుకు మినహాయింపు కాదు. మండలంలో పసుపు,కుంకుమ నిమ్మకాయలతో క్షుద్ర శక్తులను నియంత్రించేవారు ఒకరైతే,కొబ్బరినూనెతో గర్భాశయాన్ని సైతం తెరిచేవారు మరొకరు,తాయిత్తులతో రోగాలను నయం చేసివాళ్ళు మరొక టీం.ఒక్కప్పుడు వీరంతా రోజువారీ కూలీలు...కూలీ డబ్బులతో గిట్టుబాటు కాలేదనుకున్నరో ఏమో!రాత్రికి రాత్రి స్వామిగా అవత్తారం ఎత్తారు.రాబడి బాగుందని నివాస స్థలంలోనే ఏ%శీ%చక్కా గుడినీ ఏర్పాటు చేసుకుంటున్నారు..ప్రజల అమయకత్వాన్ని సొమ్ము చేసుకుంటున్నారు.. మంత్ర, తంత్రాల పేరిట తాయిత్తులు కట్టి అందినకాడికి దండుకుంటున్నారు..

### నిమ్మకాయలతో క్షుద్ర శక్తులు పరార్

మండల కేంద్రంలోని కొత్తగూడెం రోడ్డులో గురుస్వామి అవతారం ఎత్తిన నకిలీ బాబా వారంలో ముడు రోజులు భూతవైద్య%శీ% చేసి హుండీ నిండా పైసలు నింపుకొంటాడు%ొ% మిగతా రోజుల్లో స్వాములోరిగా దర్శనం ఇస్తూ జనాలకు విభూది పెడుతాడు.మూఢ నమ్మకం మాయలో పడి వచ్చిన అమయకులపై పసుపు,కుంకుమ చల్లి నెత్తిన నిమ్మకాయల తిప్పుతాడు.వారి అమాయకత్వాన్ని అసరా చేసుకొని అందినకాడికి దోచుకొంటాడు.ఇంట్లో క్షుద్ర శక్తులు ఉన్నాయని,గిట్టని వారు చేతబడులు చేశారని నమ్మించి నమ్మిన వారి ఇల్లు ఒళ్ళు గుల్ల చేస్తాడు.ఎన్నో సార్లు కేసులు నమోదు అయ్యి శిక్షలు అనుభవిస్తున్న కుటుంబంలో మరొకరు ఎంటర్ అయ్యి మూడు టెంకాయలు ఆరు నిమ్మకాయలతో ప్రజల అమాయకత్వంతో సొమ్ము చేసుకుంటూ కోట్లకు పడగెత్తాడు. కట్టుబొట్టుతో కనిపిస్తూ ఆ గేటు గాడు జనం జేబులకు కన్నం వేస్తున్నాడు. మాయ చేసి మరి ప్రజల సొమ్ముకు సున్నం బొట్లు పెడుతున్నాడు.భక్తుల నెత్తిన శతగోపం పెట్టి సర్వమంగళ స్వాహ చేస్తాడు.

### కొబ్బరి నూనెతో గర్భాశయం ఓపెన్

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఎన్టీఆర్ కాలనీలో ఓ మహిళ ఒంట్లో బ్రదర్ జోసఫ్ తంబి పూనాడని ప్రజలను బురిడీ కొట్టించి జెబులను గుల్ల చేస్తుంది..ఉండిలో కాసులు వెయ్యందే దెయ్యం వదలదంటు అమాయకులను మాయచేసి నిలువుదోపిడి చేస్తుంది..కాటేరు తిస్తానంటూ అమాయక మహిళలకు కనికట్టు కట్టి కాసులు కాజేస్తుంది.ఇంటి చుట్టుపక్కల వాళ్లే నీకు కీడు తలపెట్టారు అంటూ,కాసులు ఇస్తే ఇంటికి వచ్చి కింకలను తొలగిస్తానంటూ నమ్మ పలుకుతుంది.పిల్లలు లేని దంపతులకు గర్భాశయం మూసుకుపోయిందని,20 రూపాయల కొబ్బరినూనెతో గర్భశయాని తెరిపిస్తానని,రూపాయి కొవ్వొత్తితో తమ ఇంట్లో కీడును కరిగిస్తానని, పది రూపాయల అగరత్తులతో కలిపి డబల్ రేటు వసూలు చేస్తూ అమాయకుల ఆస్తులని హారతి కర్పూరంలా కాజేస్తుంది.తన కుటుంబ పరిస్థితులే బాగోలేని వాళ్లు ప్రథమ భాగంతో ప్రపంచాన్ని మార్చేస్తామంటూ నమ్మి వచ్చిన జనాన్ని మాయ మాటలతో మోసగించి సొమ్ము చేసుకుంటుంది.

### తాయిత్తులతో రోగాలు మటుమాయం

మంత్రాలు,తంత్రాలు ఒక హిందూ, క్రిస్టియన్స్ కేనా.. మా వర్గ ప్రజల్ని కాపాడటానికి నేనున్నానంటూ ఓ ముస్లిం అల్లాహు దీవెనలతో సర్వ రోగాలను నయం చేస్తానంటూ,ఆవహించిన దయ్యాలను సైతం బందీలను చేసి నమ్మిన వారి జీవితాలను బాగు చేస్తానని ప్రజల సొమ్ము కాజేస్తున్నాడు.వీరంతా భక్తితో, భయంతో వారు నమ్ముకున్న నమ్మకాలనీ ఆసరా చేసుకుని ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు.ఒకవైపు పోలీస్ శాఖ మూఢనమ్మకాలపై కళాజాత నిర్వహిస్తున్న ప్రజలు స్వామీజీల వలలో పడటం మారటం లేదు.తల్లాడ లో వేరు వేరు మతాలకు చెందిన ఈ ముగ్గురు తమ,తమ మతాల వేషధారణతో పూజలు, తయ్యిత్తులు,కొబ్బరినూనె డబ్బాల పేరిట మోసాలకు పాల్పడుతున్న సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తూ ఉండటం విమర్శలకు తావిస్తుంది. ఇకనైనా అధికారులు స్పందించి, ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వంద శాతం పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




మొదటిపేజీ తరువాయి

విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించా లని కలెక్టర్ తెలిపారు. ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని, పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం వస్తుందని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ చుట్టూ సింగరేణి అసంపూర్తి పనులు

మొదటిపేజీ తరువాయి

సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో ప్రధాన గ్రామమైన కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీలో ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కరించడానికి వాటర్ ప్లాంట్,శుభకార్యాలకు ఇబ్బందులు కలగకుండా కమ్యూనిటీ హాల్,వర్షాకాల సమయంలో వరదలకు ఇల్లు మునుగుతున్నాయని అర్జీలు పెట్టుకుంటే డ్రైనేజీ నిర్మాణ పనులు సింగరేణి సంస్థ చేపట్టింది.పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ఎటువంటి పురోగతి లేదు.

పనుల విషయమై కాంట్రాక్టర్లను ఆరా తీయగా సింగరేణి సంస్థ తమకు నిధులు కేటాయించడం లేదని సొంత నిధులతో పనులు పూర్తి చేయడం తమకు వీలు కాదని పిరాయిస్తున్నారు.సింగరేణి కాలుష్యంతో దిన దిన గండంగా జీవిస్తున్న కాలనీ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో సింగరేణి సంస్థ నిర్లక్ష్యం వహిస్తుందని,ప్రారంభించిన పనులకు మోక్షం ఎప్పుడుఅని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రారంభించిన పనులను తక్షణమే పూర్తిచేసి ఉపయోగంలోనికి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనం

మొదటిపేజీ తరువాయి

విన్నవించిన ఏమాత్రం స్పందించడం లేదని గోడు వెళ్లబుచ్చుతున్నారు. ఇప్పటికైనా ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు స్పందించాలని...జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి,కుంగిన స్లాబ్ ఇంటిని నేలమట్టం చేయాలని కోరుతున్నారు.కెఎంసి అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు( యాకుబ్ పాషా,స్థానికుడు )స్లాబ్ కుంగి ప్రమాదకరంగా మారిందని డివిజన్ జవాన్,ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు.చుట్టు పక్కల ఉన్న నివాస ప్రజలమైన మేము భయం గుప్పిట్లో జీవిస్తున్నాం.ఇకనైనా కుంగిన బిల్డింగ్ స్లాబ్ ను నేల మట్టం చేసి రక్షణ కల్పించాలి.

# ఎస్ఎఫ్ఐలో చేరుదాం విద్యార్థుల సమస్యలపై పోరాడుదాం....

## -సంఘం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్భారత విద్యార్థి ఫెడరేషన్ లో చేరి,విద్యార్థుల సమస్యలపై పోరాడి పరిష్కారం చేసుకుందామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని జలగం నగర్,ఎం.వెంకటాయపాలెం, ముత్తగూడెం,అరేంపుల ఉన్నత పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ...పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల మౌలిక సదుపాయాల కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు.ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ కార్యదర్శి గాదే వరుణ్ కుమార్ మాట్లాడుతూ...భగత్ సింగ్,చేగువేరా,అంబేద్కర్ లాంటి మహనీయులు ఆశయ సాధన కోసం ఏర్పడిన సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు.పాలేరు డివిజన్లో మొదటి సభ్యత్వం స్వీకరించిన జలగం నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీ చరణ్యను ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్షుడు శీలం ఉమేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి

## -పిండిప్రోలు రామమూర్తి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి బీసీలకే కేటాయించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉమ్మడి అధ్యక్షులు పిండి ప్రోలు రామమూర్తి డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి బీసీల మీద ప్రేమను నిరూపించుకోవాలనీ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం బీసీలకు న్యాయం చేస్తాం బిసి సబ్ ప్లాన్ పెడతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను విస్మరిస్తుందనీ ,బీసీలకు రాష్ట్రస్థాయిలో నామినేట్ పోస్టులలో 50 శాతం ,మేమెంతో మా వాటా అంత ఇవ్వాలని కోరారు . డీసీసీ అధ్యక్ష పదవులు కూడా తెలంగాణ వ్యాప్తంగా 50 శాతం ఇవ్వాలని ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.పేరుకు బీసీలకు న్యాయం చేస్తాం రిజర్వేషన్లు ఇస్తామని మాయమాటలు చెబుతూ రాష్ట్రస్థాయిలో నామినేట్ పోస్టులు అన్నీ కూడా ముఖ్యమంత్రి కులానికే ఇస్తున్నారనీ, ఎక్కడ చూసినా బీసీలకు న్యాయం జరగటం లేదు అని,ముందుగా మీ పార్టీ పదవులలో మా వాటా మాకు ఇవ్వండి నామినేటెడ్ పోస్టులలో కూడా మాకు బీసీలకు 50 శాతం ఇవ్వాలని అప్పుడే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి నీ నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి అధికారానికి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ముఖ్యమంత్రి కులం నుంచి ఒక ఆయన కోర్టులో కేసు వేస్తే రిజర్వేషన్ ఆగిపోయినయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతని పిలిచి మాట్లాడితే ఆ రిజర్వేషన్ ఓకే అయ్యేది కదా అంటే అన్ని పార్టీలు మద్దతు తెలియజేస్తున్నాయి కానీ ఎవరు ఆపుతున్నట్టు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వము అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి అలాగే పార్లమెంటులో రాహుల్ గాంధీ లోకసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే బీసీ రిజర్వేషన్ మీద పార్లమెంట్లో కొట్లాడాలనీ,బయట ధర్నాలు ఎందుకు అలాగే బిజెపి ప్రభుత్వం బీసీ బందుకు మద్దతు తెలియజేసిందన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నది పార్లమెంటులో బిల్లు పెట్టి 9 వ షెడ్యూల్లో చేర్చి చట్టసభలలో విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చి బిజెపి పార్టీ మద్దతు ఇచ్చి,ఇంకా వద్దనేదెవరు అని ప్రశ్నించారు.అన్ని పార్టీలకు నిజంగా బీసీలపైన ప్రేమ ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి దానికి బిజెపి పార్టీకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కల్పించే బాధ్యత తీసుకోవానీ అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు యామ రవికుమార్ జిల్లా కార్యదర్శి మోరం పాపారావు యువజన సంఘం అధ్యక్షుడు పోత గాని రమణ కుమార్ జిల్లా కోశాధికారి రాపోలు రాంబాబు యువజన సంఘం జిల్లా కార్యదర్శి కాసాను బ్రహ్మంవిద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ల గిశెట్టి మహేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన కార్యక్రమం.....

## -తమ అభిమాన నాయకుడు పుట్టిన రోజు సందర్భంగా అభిమానం చాటుకున్న యువకులు...

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న వారికి తమ వంతు బాధ్యతగా రక్తదాన శిబిరం నిర్వహించామని బిఆర్ఎస్ యువజన నాయకులు అయ్యోరి సాయి కోపూరి నవీన్ షేక్ మీరా సాహెబ్ లు అన్నారు.జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు 55వ పుట్టినరోజు సందర్భంగా చింతకాని మండల పార్టీ, యువజన విభాగం ఆధ్వర్యంలో నాగులవంచ గ్రామంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా యువకులు అధిక సంఖ్యలో పాల్గొని 55 మంది రక్తదానం చేశారు. రానున్న రోజుల్లో తమ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని యూత్ నాయకులు అన్నారు.





# ఐ. ఓ. క్యూ .ఎం లో సత్తా చాటిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు.





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

శుక్రవారం రాత్రి ప్రకటించిన హోమీ బాబా ఆటమిక్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంతో నిర్వహించబడిన (ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మాథెమాటిక్స్) ఐవోక్యం పరీక్ష ఫలితాలలో ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్ నందు గల శ్రీచైతన్య స్కూల్ సి.ఓ.ఐ.పీ.ఎల్. కి సంబంధించిన 13 మంది విద్యార్థులు విజయం సాధించి ద్వితీయ స్థాయి పరీక్ష కు ఆర్ఎంఓ ( రీజినల్ మాథెమాటిక్స్ ఒలింపియాడ్) ఎంపిక కావడం అభినందనీయమని శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. ఈ పరీక్షలో 43 కట్ ఆఫ్ మార్క్ కాగా 59 మార్కులతో యామిని లక్ష్మి అనే విద్యార్థిని అధిక మార్కులతో నిలవగా 50కి పైన ఐదుగురు విద్యార్థులు ఉన్నారని, ప్రతి ఒలింపియాడ్ పరీక్షలోను శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపరుస్తారని మొత్తంగా తెలంగాణ శ్రీచైతన్యకి సంబంధించి 53 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు.కార్యక్రమంలో విద్యాసంస్థల డి.జి.ఎం. చేతన్ మాథూర్, పాఠశాల ప్రిన్సిపల్ టీ. ఎల్. యన్. శర్మ , డీన్స్ హరినాథ్ రెడ్డి, సత్యనారాయణ, కె.వి.ఆర్, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమా కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

## - ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ.

## -జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు.

**కామేపల్లి**

**సూర్యమేజర్ న్యూస్.**



కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామం బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు బీ.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య బీమా అనారోగ్యం కారణంగా మరణించినారు ఇట్టి విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు గౌరవ శ్రీమతి బానోత్ హరిప్రియ గారు వారి యొక్క మృతదేహంపై బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి యొక్క కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా అన్నివేళలా ఉంటుందని అన్నారువీరితో పాటుబీ.ఆర్.ఎస్ కామేపల్లిమండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య మల్లెంపాటి శ్రీనివాస్ కాట్రాల రాంబాబు సామా మోహన్ రెడ్డి మూడు కృష్ణ ప్రసాద్ వడియాల కృష్ణారెడ్డి బోడెపూడి వీర ప్రతాప్ బట్టు శంకర్ కన్నమాల రాంబాబు చిప్పలపల్లి శ్రీనివాస్ ఆదుర్తి ప్రసాద్ తదితరులు నివాళులు అర్పించారు.

# సిపిఐ 100 ఏండ్లను ఊరు,వాడ పండుగల జరుపుకోవాలి

## .సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ఊరు, వాడ పండుగల జరుపుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎఫ్సిఐ గౌడం వద్ద వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన వాల్ పెయింటింగులను మునిసి పాలిటీ సిపిఐ బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశంలో 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు. అటువంటి పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఖమ్మం వేదిక కావడం ఇక్కడి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. ముగింపు వేడుకల విజయవంతానికై గడప గడపకు వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని సిపిఐ శాఖలకు పిలుపునిచ్చారు. ఈ వందేళ్ల ప్రస్థానంలో సిపిఐ పార్టీ చేసిన పోరాటాలు, ఉద్యమాలు, ఏర్పాటైన చట్టాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, సిపిఐ మండల సమితి సభ్యుడు దండి రంగారావు, మున్సిపాలిటీ నాయకులు పాల్తియా శ్రీను, వెంపటి రాము, లగిశెట్టి రమేష్, బియ్యాల రాజు, దేవి శెట్టి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ కమల్ రాజ్ పుట్టినరోజు వేడుకలు



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మండల కార్య దర్శి యన్నం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మాజీ జడ్పీ చైర్మన్, మధిర బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజ్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శీలం కవిత, మాజీ ఎంపీటీసీలు కుడుముల.మల్లికార్జున్ రెడ్డి, ఎస్.కె.మస్తాన్ వలి, సంక్రాంతి కృష్ణారావు, మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి,హుస్సేన్, కోట లోకేష్,బుర్ర నరసింహారావు,తిరుపతి రావు,కృష్ణారెడ్డి,తోట శీను, తిరుమలరావు,సైదులు, బ్రహ్మానందరెడ్డి,సింహాద్రి వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల పెన్షనర్ల ధర్నా జయప్రదం చేయండి

## -పెన్షనర్లకు ఎస్జిపిఏటి పిలుపు




ఖమ్మం (సూర్య బ్యూరో): 2024మార్చి నుండి ఉద్యోగవిరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన ఉద్యోగ విరమణ బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 27 న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పెన్షనర్ల ధర్నా ను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)రాష్ట్ర కార్యదర్శి వి. మేరీఏసుపాదం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పెన్షనర్లకు పిలుపిచ్చారు.శనివారం స్థానిక కృషిభవన్ లో పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఎస్జిపిఏటి ముఖ్యకార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మేరీఏసుపాదం మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావలసిన ఉద్యోగ విరమణ బకాయిలు రాక పలువురు పెన్షనర్లు తనువు చాలించారని, ఇప్పటికైనా పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024మార్చి నుండి పదివేలమంది కి పైగా ఉద్యోగ విరమణ చేసారని, ప్రభుత్వ చర్యలవల్ల పదివేల కుటుంబాలు ఆర్థిక సమస్యల వలయంలో చిక్కుకున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉద్యోగవిరమణ బకాయిలు తీసుకోకుండా నలుగురు తనువు చాలించారని ఈ మరణాలకు రాష్ట్ర ప్రభుత్వం భాధ్యత వహించాలని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అన్నారు.భారతదేశ చరిత్రలో పెన్షనర్ల మరణాలతో తెలంగాణ కొత్త చరిత్ర సృష్టించిందని, ఇప్పటికైనా పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లింపులు చేయటం ద్వారా పెన్షనర్ల మరణాలు నిలువరి ంచాలని పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి రాయలరవికుమార్, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, కెశరత్ బాబు, ఊడుగువెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శులు బిక్కృష్ణకుమారి,తాడిఅంజలి, కొట్టెఅన్నమ్మ, జిల్లాకార్య దర్శులురాధాకృష్ణమూర్తి, ప్రసాదరావు, మధుకర్ రెడ్డి, నాగప్రసాద్, కృష్ణారావు, సుధాకర్, ఆళ్ళరామారావు, అబ్రహం పాల్గొన్నారు.

# 27న కాన్సర్ ఉచిత వైద్య శిబిరం....

## -అవకాశాన్ని ఉపయోగించుకొని జాగ్రత్తలు తీసుకోండి - అభినవ్ హై స్కూల్ అధినేత పి రమణ...

ఖమ్మం (సూర్య బ్యూరో): ఈనెల 27 సోమవారం ప్రముఖ విద్యాసంస్థ అభినవ్ హై స్కూల్ ఆధ్వర్యంలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్ మరియు %చీ=×% పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ సంయుక్త సౌజన్యంతో ఖమ్మం శ్రీ టౌన్ పంపింగ్ వెల్ రోడ్ అభినవ్ హై స్కూల్ ఆవరణలో జరిగే ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అభినవ్ హై స్కూల్ అధినేత పి రమణ, కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కుమారి కోరారు. వారు ఒక పత్రికా ప్రకటనలో వివరాలు తెలిపారు. వైద్య శిబిరంలో నోటి క్యాన్సర్ కోసం ఓరల్ టెస్ట్, రొమ్ము కాన్సర్ టెస్ట్, క్యాన్సర్ రిస్క్ అసెస్మెంట్ స్కానింగ్, పాప్ స్మియర్ టెస్ట్, గర్భాశయ స్కానింగ్, ఊపిరితిత్తుల ఎక్సరే తదితర క్యాన్సర్ టెస్ట్ లు ఉచితంగా చేస్తారు అని తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రముఖ డాక్టర్లు హాజరు అయి అవసరమైన వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వైద్య శిబిరం నడుస్తుంది అని తెలిపారు. నగర ప్రముఖులు గూడూరు సత్యనారాయణ, డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, కానూరి హిమబిందు తదితరులు పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9949979779 - 7013967208 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఎఫ్రి చైల్డ్ రీడ్స్ కార్యక్రమం వలన విద్యార్థులలో భాషణ మరియు పఠన నైపుణ్యాలు పెరుగుతాయి

## -ఖమ్మం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ పెసర ప్రభాకర్ రెడ్డి



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- శనివారం తిరుమలాయపాలెం మండలంలోని ఉన్నత పాఠశాలను, (కేజీబీవీ) కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ మరియు ఎంపీపీ ఎస్ తిరుమలాయపాలెం పాఠశాలలను ఖమ్మం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాస రావు తో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో భాగంగా మండల కేంద్రంలోని తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కేజీబీవీ లో పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయినారు. విద్యార్థినిలు రాసిన పరీక్షల గురించి సమీక్ష చేస్తూ రాబోయే పరీక్షలకు ఎలా సంసిద్ధులు కావాలో మెలకువలు చెబుతూ వారిని చైతన్యపరిచారు. సోమవారం జరగనున్న జీవశాస్త్రం మరియు సైన్స్ పరీక్షల పైన అవగాహన పరిచారు. అదే విధంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో అమలవుతున్నటువంటి ఈ సి ఆర్ ఎఫ్రి చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ పాఠశాలలో విద్యార్థులు అక్షరాలను, పదాలను అభినయం చేస్తూ పలకడం, వారి చేత చదివించడం జరిగిన తర్వాత అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు వాణి, లక్ష్మి మరియు సుభాషిణి లను అభినందించారుఅనంతరం ఎంపీపీ ఎస్ తిరుమలాయ పాలెం పాఠశాలలో నూతనంగా పూర్వప్రాథమిక విద్య కోసం ఏర్పాటు చేయబోవు తరగతి గదిని పరిశీలించి కొన్ని సూచనలు చేశారు.

# ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరప లో వచ్చు తెగుళ్లకు నివారణ చర్యలు

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వేరు కుళ్ళు నివారణకు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు గురించి పాలేరు డివిజన్ ఉద్యానవన అధికారి అపర్ణ సూచనలు చేయటం జరిగింది.నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, సేంద్రీయ పదార్థాల వాడకం పాటించాలి. అలాగే నీటి తడుల మధ్య వ్యవధిని పెంచడం, పంట భూమిలో నీరు నిల్వ ఉండకుండా చూడటం, ఎరువులు వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం, సేంద్రీయ పదార్థాలను వాడటం వేరు కుళ్ళు నివారణకు సహాయపడతాయి అని ముఖ్యంగా మిరప వేరు కుళ్ళు వచ్చే అవకాశం ఉన్నందున దీని నివారణ చర్యల్లో ముఖ్యమైనది .నీటి యాజమాన్యం అనగా ఎక్కువ నీటి తడులు ఇవ్వకుండా ఉండాలి. వేరుకుళ్ళు తో ఎండిపోయిన లేదా చనిపోయిన మొక్కలను వెంటనే వేళ్ళతో తీసివేయాలి .200 లీటర్ నీటిలో 5 %ఎస్ర% ట్రైకోడర్మా విరిడే మరియు 3 %ఎస్ర% సూడోమోనాస్ మరియు 10 కే జి బెల్లం కలిపి 24 గంటల తర్వాత అన్ని మిరప మొక్కల పాదులు తడుపుకోవాలి. 4.కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు మరియు కోసైడ్ కాపర్ 2గ్రామ లీటర్ నీటిలో కలిపి లేదా రోకో 2గ్రామ లీటర్ నీటిలో పిచికారీ చేయాలి అని సూచించారు.

## 39 డివిజన్ లో సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు వెంటనే ప్రారంభించాలి



సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం నగర మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కి 39 డివిజన్ తబేలా మసీద్ వెనకాల దర్గా లైన్ CC రోడ్డు డ్రైనేజీ స్థానిక సమస్యల గురించి వినతి పత్రం సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ. ఆధ్వర్యంలో శనివారం అందజేశారు.స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని వన్ టౌన్ ప్రాంతం 39 వ డివిజన్ శుక్రవార పేట లోని తబేల మసీద్ వెనుక భాగం దర్గా రోడ్డు నుండి శివాలయం గుడి వరకు సిసి రోడ్లు డ్రైనేజీ కాలువల వ్యవస్థను వెంటనే ప్రారంభించాలని . సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి నాగుల మీరా కోరారు వివరణ ఇస్తూ ఖమ్మం నగరంలోని స్థానిక సమస్యల గురించి రోడ్లు డ్రైనేజీ మిగతా ప్రధానమైన సమస్యల గురించి వివరణ ఇవ్వడం జరిగింది అదేవిధంగా సిపిఎం పార్టీ 39 డివిజన్ బాధ్యుడు ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యుడు కూరపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ. ఆ ఏరియా కి సంబంధించిన అభివృద్ధి పనులు పలుమార్లు సీసీ రోడ్డు కాలువల కోసం బడ్జెట్ కేటాయింపులు జరిగాయని కానీ ఇంతవరకు ఆ బడ్జెట్ కేటాయింపులు ఎటు వెళ్ళాయో తెలియని పరిస్థితి అని కూడా అక్కడ నివాస ప్రాంత ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు అని సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ తెలపటం జరిగింది కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈఈ కి ఆదేశాలు ఇస్తున్నాను అని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర సిపిఎం పార్టీ నాయకులు రాము సుందర్రావు ,జూపల్లి విష్ణువర్ధన్ ,పాల్గొనడం జరిగింది.

# నేడే నాగుల చవితి విశిష్టత





వైరా సూర్య ఆర్సీః

కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక చతుర్ధిని నాగుల చవితి పండుగ అంటారు కొందరు శ్రావణ శుద్ధ చతుర్థి నాడు కూడా ఈ పండుగ జరుపుకుంటారు నాగుల చవితి సందర్భంగా పుట్టకు పూజలు చేస్తారు ప్రకృతి మానవ మనుగడకు జీవనధారమైనది కనుక దానిని దైవ స్వరూపంగా భావించి పూర్వీకులు చెట్టును పుట్టను రాయిని రప్పను కొండను కోనను నదిని పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణకోటిని దైవ స్వరూపంగా చూసుకుంటూ పూజిస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే నాగుపామును కూడా నాగరాజుగా నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు కార్తీక మాసంలో నాగులచవితి జరుపుకోవడం వెనక ఒక ప్రత్యేకత ఉంది. శనివారం కార్తీక శుద్ధ చవితి సందర్భంగా ఈరోజు నాగుల చవితి పండుగగా పంచాంగ కర్తలు నిర్ణయించారు ఈరోజు తెల్లవారుజామున 5 గంటల నుంచి 10 గంటల వరకు పూజకు సుముహూర్తంగానిర్ధారించారునాగుల చవితి నాడు భక్తిశ్రద్ధలతో నాగుపామును నాగరాజుగా పూజిస్తూ చవితి రోజు నాగులను పూజించడం వలన కుజదోషం కాల సర్పదోషం కళత్ర దోషం వంటి దోషాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి ఇంట్లో సుబ్రహ్మణ్య స్వామికి పిండి దీపం పెట్టుకోవడం ఆనవాయితీ ఉన్నవారు ఆచరించడం మంచిదని సూచిస్తున్నారు నాగుల చవితి విశిష్టత అంతా పుట్టలో పాలు పోయడం లోనే ఉంది ఈ పండుగ రోజున ఊరిలో ఉన్న దేవాలయాల్లో ఉన్న పాము పుట్టలో లేదా ఊరి బయట ఉన్న పొట్టలో పాలు పోస్తారు పుట్టలో పాలు పోయడం అనేది అనాధగా వస్తున్న ఆచారం అనంతరం ఆ తరువాత పుట్టకు ఐదు ప్రదక్షిణాలు చేసి నమస్కారం చేస్తారు ఇక నాగుల చవితి వ్రతం చేసేవారు ఈ రోజంతా పూర్తి ఉపవాసం ఉండాలి ముఖ్యంగా ఈ రోజు ఉడికించినవి వండినవి వేడి చేసిన పదార్థాలు తీసుకోకూడదు కేవలం పండ్లు చలిమిడి కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకోవాలి మరొక ముఖ్య విషయం ఉపవాస చేసేవారు పగలు నిద్రపోకూడదు మరుసటి రోజు అంటే అక్టోబర్ 26 ఆదివారం రోజు ఉదయాన్నే తలారా స్థానం చేసి తిరిగి పుట్ట వద్దకు పాలు పోసి నమస్కరించుకొని ఇంటికి వచ్చి ఉపవాసాన్ని విరమణ చేయాలి సూచిస్తున్నారు సాంప్రదాయాలు పాటించేవారు నాగుల చవితి రోజున కూరగాయలు పండ్లు కోయకూడదని చెబుతున్నారు ఈ రోజున సంతానం లేని దంపతులు నాగదేవతను పూజిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్మకం విధంగా నాగదోషం రాహుతూ దోషాన్ని తొలగిపోతాయని విశ్వాసం

## బాల బాలికలకు బూట్లు పంపిణీ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

విశ్రాంత ఉపాధ్యాయుడు టివి రామారావు పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు లేక గత సంవత్సరం మూతబడింది. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించడంతో 12 మంది విద్యార్థులతో పునఃప్రారంభించారు. ఈ క్రమంలో పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, స్థానికలో పెద్దలతో కార్యచరణ రూపొందించారు. ఈ క్రమంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు విశ్రాంత ఉపాధ్యాయుడు టీవి రామారావు ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న 12 మంది బాలబాలికలకు బూట్లు, సాక్షులను ఉచితంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంధ్య, అధ్యాపకురాలు కృష్ణవేణి, చిట్టి మాది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యసొసైటీ సభ్యత్వాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

### -నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 25) సింగరేణి మండలం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ శనివారం మండలంలో పర్యటించారు. గేటుకారేపల్లిలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. మత్స్య సహకార సంఘంలో నూతన సభ్యత్వాల చేర్పింపు కార్యక్రమంలో పాల్గన్న ఎమ్మెల్యే సంఘంలో నూతన సభ్యులకు సభ్యత్వాలను అందజేశారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల సహకార సంఘాల ద్వారా లబ్ధిదారులకు సబ్సీడీలు అందిస్తుందన్నారు. సంఘాలను ఐక్యతతో నడిపించుకుంటూ అభివృద్ధి చెందాలని సూచించారు. పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందించటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతితో లబ్ధిదారులు అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వం 10 ఏండ్లుగా కొత్త రేషన్ కార్డు జారీ చేయక పోవటంతో అనేక ప్రభుత్వ పథకాలు పేదలు దూరమైనారన్నారు. దానిని దృష్టిలో ఉంచుకోని కొత్తరేషన్ కార్డులను అందించామన్నారు. అనంతరం మేకలతండా లో కాంగ్రెస్ కార్యకర్త భూక్య గణేష్%-%సరిత వివాహకార్యక్రమానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మత్స్య సహకార శాఖ ఏడీ శివప్రసాద్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అటవీ, రెవెన్యూ జాయింట్ సర్వే



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పోడు రైతులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. పెనుబల్లి మండలం లింగగూడెం బిట్ పరిధిలో లింగగూడెం గ్రామానికి చెందిన కొందరు పోడు రైతులు పొడుకోట్టుకుని పోడు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రెవెన్యూ అధికారులు అటవీశాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. పెనుబల్లి తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, తల్లాడ రేంజ్ ఎఫ్ఆర్ఓ భూమి విషయంపై చర్చలు, సర్వే అనంతరం పోడు భూమిలో 6.5 ఏకరాలు రెవెన్యూ భూమిగా గుర్తించారు. పోడు రైతులు అక్కడికి చేరుకోవడంతో పోడు భూమికి సంబంధించి ఏమైనా ఆధారాలు చూపాలని ఎట్టి పరిస్థితిలో పోడు సాగు చేస్తూ అటవీ భూమి మీదకు రైతులు రావద్దని తల్లాడ రేంజ్ అధికారి ఉమా రైతులకు వివరించారు. దానికి పోడు రైతులు 20 రోజుల గడువుని కోరారు. అప్పటి లోగా పోడు రైతులు పోడు భూమి మీదకు వచ్చి సాగు చేస్తే కఠినంగా వ్యవహారించవలసి ఉంటుందని హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో సర్వే చేపట్టిన సమయంలో పోడు రైతులు ఇబ్బందులకు గురించేయకుండా పోలీసు సిబ్బందితో ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎఫ్ ఆర్ వో ఉమా, సర్వేయర్ ఈశ్వరి, ఆర్ ఐ సక్రు, వియ్యం బంజర్ ఎస్ఐ ఎస్ ఐ కే వెంకటేష్, వేంసురు ఎస్ కవిత, కల్లూరు ఎస్ ఐ హరిత, అటవీ శాఖ సిబ్బంది, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల సమైక్య TUS

## - తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంయుక్త ఆధ్వర్యంలో - వైరాలో సదస్సు



**వైరా సూర్య ఆర్ సి :-**

బిజెపి పాలనలో దళితుల మీద జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం అఖిలపక్ష ప్రజా సంఘాలు, కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య (టీయూఎస్) అధ్యక్షులు గౌరవరపు జగదీష్ (డేవిడ్ రాజు) అధ్యక్షతన నిరసన సభ జరపాలని నేతలు తీర్మానం చేశారు. సభకి ముఖ్య అతిథులుగా వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు, హాజరవుతున్నరని తెలిపారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు ప్రజాసంఘాలు నాయకులు వస్తున్న ఈ సభని ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు సిపిఐ మండల కార్యదర్శి యామల గోపాలరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దళితుల పైన గిరిజనుల పైన బీసీల పైన ధమనకాండ సాగిస్తుందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకులు సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ బిజెపి పాలిత ప్రాంతాల్లో అనగారిన వర్గాల మీద దాడులు పెరుగుతున్నాయని సనాతన ధర్మం ముసుగులో సాగిస్తున్న దాడులను అందరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో దండోరా జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీనివాస్ ఓర్స్ నరసింహారావు పానుగంటి సురేషు రాజు అశోకు భాస్కర్ వెంకటేశ్వర్లు నారాయణ శ్రీను పుల్లారావు రామయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

# పొదిల రాజేష్ పుట్టినరోజు వేడుకలు







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు.. మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు శ్రీ పొదిల రవికుమార్ తనయుడు యువ మున్నూరు కాపు నాయకుడు పొదిల రాజేష్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంకి వెల్లి రాజేష్ తో కేకు కట్ చేపించి సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేసిన మున్నూరు కాపు రాష్ట్ర-జిల్లా నాయకత్వం.. రానున్న కాలంలో బిజినెస్ లో మరింతగా అభివృద్ధి చెంది నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఆనందముగా జరుపుకోవాలని ఆశీస్సులు అందచేసారు.. ఈ పుట్టినరోజు వేడుకలలో మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి దేవేంద్ర, ఖమ్మం నగర కార్పొరేటర్లు రాపర్తి శరత్, చామకూరి వెంకన్న,జివివిఎల్ నరసింహారావు, సి హెచ్ విప్లవ్ కుమార్, పసుపులేటి వెంకట్, చౌడం నరసింహారావు, తిరుమల శెట్టి జయప్రకాశ్, కోనేటి నారాయణ, ఆర్ కె నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, వెంకట్ నాయుడు,రమేష్, గోకుల్,సలీమ్, నవీన్,సంపటం శ్రీను, సుంకరి కృష్ణ మరియు పొదిల రవికుమార్ గ్రామం ఖానాపురం నుండి వచ్చిన అభిమానులు.. రాజేష్ మిత్ర బృందం కూడా పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ జన్మదిన వేడుకలు





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

మధిర నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకు వికలాంగులకు అన్నదాన నిర్వహించారు.

ఈ వేడుకలలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి ఆరిగె శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గులు భాస్కర్ రెడ్డి మధిర మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, మధిర శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి, ముత్తవరపు ప్యారి, వంగవీడు మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి, చిలుకూరు మాజీ సర్పంచ్ నిడమానూరు జయమ్మ, సవరం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు పల్లపాటి కోటేశ్వరరావు, మొరుబోయిన ప్రసాదు, తోక సుబ్బారావు ఆయిలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, ఆళ్ల నాగబాబు, కొత్తపల్లి నరసింహారావు, పరిశ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, అబ్దుల్ ఖురేషి, చీదిరాల రాంబాబు, నాగులవంచ రామారావు, వెంపటి నాగేశ్వరరావు గుగులోతు కృష్ణ నాయక్, చిప్పగిరి ప్రసాద్ సీతారామయ్య, దిల్లు, సర్వేషు, లంకెమల్ల నాగేశ్వరరావు, కోట కోటేశ్వరరావు, షేక్ సైదా, వేల్పుల శ్రీను, కాజా చక్రధర్ రావు, ఆరుద్ర కొండలరావు, ఆవుల గోపి, షేక్ మౌలాలి, అద్దంకి నాగరాజు, శిరం శ్రీనివాసరావు వీరంశెట్టి కృష్ణ, చెన్నంశెట్టి నరేష్, పింగళి రామిరెడ్డి తదితరులు పాల్గొనినారు.

# చేతిపంపు మరమ్మత్ చేయించిన మాజీ వార్డు సభ్యులు



**కల్లూరు అక్టోబర్ 25 (సూర్య న్యూస్)**

మండల పరిధి చంద్రుపట్ల ఎస్సీ కాలనీ లో గత 15 రోజులుగా చేతి పంపు పాడై నీటి కొరత ఏర్పడడంతో స్థానికులు గ్రామపంచాయతీ అధికారులను, స్థానిక నాయకులను అడిగినప్పటికీ పంచాయతీ లో నిధులు కొరత ఉందని ఎవరు స్పందించకపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ వార్డు సభ్యులు ఇనపనూరి జమలయ్య సొంత డబ్బులతో చేతి పంపు కు సంబంధించిన మెటీరియల్ తెప్పించి, బోర్ కు మరమత్ చేపించడం జరిగింది. బోరుకు సొంత నిధులతో మరమత్తు చేయించిన జమలయ్యను కాలనీవాసులు అభినందించారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ అధికారులు పట్టించుకోకపోయినా, మా సమస్యను గుర్తించి చేతిపంపు బాగు చేయించి, నీటి కొరత తీర్చి మాకు అండగా నిలిచాడని మాజీ వార్డు సభ్యుడు జమలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమానా..

## -మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని న్యాయమూర్తి గారు తీర్పు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఇటీవల మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికిన ఏడుగురికి శనివారం ఖమ్మం స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి శ్రీమతి బక్కెర నాగలక్ష్మి గారి ముందు హాజరుపరిచినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గౌరవ న్యాయమూర్తి ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమానా విధించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ పోలీసులకు సహాయంగా నగరంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ కమ్యూనిటీ సేవ చేయాలని తీర్పు వెల్లడించారని తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతి!

## -తోట గోవిందమ్మ



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్ సారధినగర్,తారకరామా ఆటోనగర్, గణేష్ నగర్ ప్రాంతాల పలు అభివృద్ధి కార్యక్రమాలపై 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు కార్పొరేషన్ కమిషనర్ శనివారం వినతి పత్రం అందించడం జరిగింది. తదనంతరంవారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బైపాస్ రోడ్డు విస్తరణ, తారకరామా ఆటోనగర్ ఆధునికరణ, గోళ్ళ పాడు ఛానల్ ఆధునీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, జిమ్, పార్క్ ఏర్పాటు చేయుట, బీరప్ప గుడి ఇరువైపులా రోడ్డు విస్తరణ, పలు డ్రైనేజ్ నిర్మాణాలు, దానవాయిగూడెం పార్కును మనుగడ లోనికి తేవటం,గణేష్ నగర్ ప్రాంత డ్రైనేజీ, రోడ్డు విస్తరణ, వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఒక మెమోరండంను గతంలో మున్సిపల్ కౌన్సిల్లో సంబంధిత అధికారులకు ఇవ్వటం జరిగిందని. కానీ అవి ఇంతవరకు అమలు జరగలేదని.ప్రజల నుంచి వస్తున్న అనేక వినతులను దృష్టిలో పెట్టుకొని మరల కార్పొరేషన్ కమిషనర్ ఒక వినతి పత్రం శనివారం ఇవ్వడం జరిగిందని. దీనిపై కమిషనర్ స్పందిస్తూ త్వరితగతిన ఈ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు, వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, లింగారెడ్డి, నిరంజన్, రవీందర్, మహేష్, రమణ, తోకల ప్రభాకర్, సత్యం, నవీన్, నరసింహారావు, వెంకన్న,వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి....

**– రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**–స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుండి పాల్గొన్న అదనపు కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్.




డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి



మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి జి. నరసింహా రావు, తహసిల్దార్లు అరుణ, శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'సర్వజ్ఞ'లో ఘనంగా పోషకాహార దినోత్సవం







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

నగరంలోని వీడీఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాలలో శనివారం నాడు పోషకాహార దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు వివిధ రకాల పోషక విలువలున్న ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలను ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను అభినందించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోషకాహారాల యొక్క ప్రాముఖ్యత, విశిష్టత గురించి వివరించారు. ముఖ్యంగా, చిన్నారులు ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలియజేశారు. మంచి పోషకాహారం అనేది శరీరానికి ఇంధనం లాంటిదిబీ జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటేనే మన ఆరోగ్యం, తెలివితేటలు వృద్ధి చెందుతాయి" అని ఉద్ఘాటించారు. "పిల్లల సరైన ఎదుగుదలకు, భవిష్యత్తులో వ్యాధులను ఎదుర్కోవడానికి బలం ఇచ్చేది కేవలం సమతుల్య ఆహారం మాత్రమే" అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల ప్రదర్శనను మెచ్చుకున్నారు. వారి ప్రయత్నాలను అభినందించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వారు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో పత్రికా సమావేశం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి రాష్ట్ర ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ వడ్డేబోయిన నరసింహారావులు మాట్లాడుతూ... ఇటీవల కాలంలో ఖమ్మం నగరంలోని ఇందిరమ్మ ఇళ్ల విషయంపై వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి తనయుడుకు కొన్ని సమస్యలను వివరించడం జరిగింది ప్రధాన సమస్య రాష్ట్ర ప్రభుత్వం 400 చ,, మీ,, ల పైన 600 చ,, మీ,, ల లోపల ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం మనందరికీ తెలిసిందే అట్టి విషయమై ఖమ్మం నగరంలో ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వ నిబంధన అడ్డురావడంతో కొంతమంది నిరుపేదలు స్థలం సరిపోని నిరుపేదలు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవడానికి సమస్యగా మారింది అట్టి సమస్యని తుమ్మల యుగంధర్ తో చెప్పడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి తెలియపరచి ఖమ్మం నగరంలో జి ప్లస్ వన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్ రాపర్తి శరత్, గజ్జల లక్ష్మీ వెంకన్న లు పాల్గొన్నారు.

# వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## :బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**

గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు చేతికొచ్చిన వరి,పత్తి,మిర్చి పంట నేలమట్టం కావడంతో రైతులు కోలుకొని విధంగా నష్టపోయారని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి తెలిపారు. కూసుమంచి మండలంలోని జక్కేపల్లి,పెరికసింగారం గ్రామాల్లో పంట పొలాలను పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు చేసి పంటల సాగు చేస్తుంటే వర్షాల కారణంగా పండించిన పంటలు దెబ్బతిని రైతులకి కన్నీటిని మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులు ఎకరాకు ముప్పై వేల రూపాయలు చెల్లించి,యాభై వేల రూపాయలు పైచిలుకు పెట్టుబడి పెట్టగా,పంట తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలోకి నెట్టివేయబడ్డారని తెలిపారు. స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించి పంట నష్టం పై అధికారులతో సర్వే చేయించి,నష్టపోయిన రైతులకు ఏకారనికి యాభై వేల రూపాయలను నష్టపరిహారంగా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం పంట నష్టం గురించి చరవాణి ద్వారా



వ్యవసాయాధికారిణి రామడుగు వాణి దృష్టికి తీసుకెళ్లగా దెబ్బతిన్న పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. పంట నష్టం వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,బద్దం వెంకట రెడ్డి,రైతులు అజ్మీరా మల్సూరు,రామిని శ్రీనివాస్ రెడ్డి,కొత్త రజనీకాంత్ రెడ్డి,బానోత్ నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**-బీసీ రిజర్వేషన్ బిల్లును 9 షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించాలి**

**-వెనుకబడిన కులాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి సంగమేశ్వర రావు**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బీసీలకు విద్యా, ఉద్యోగ ,స్థానిక మున్సిపల్ సంస్థలలో ఎమ్మెల్యే ఎంపీ స్థానాల్లో మనమెంతో మనకంత వాటాలు సాధించే రాజ్యాంగ పదవులలో రిజర్వేషన్లను సాధించాలని తప్పక 9వ షెడ్యూల్లో చేర్చేంతవరకు ఉద్యమం ఆగేది లేదనే లక్ష్యంగా రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య ఏ ఐ.బి. సి ఐ.ఎఫ్ డాక్టర్ విశారదన్ మహారాజు,టి. చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్ బాలగోని బాలరాజ్ గౌడ్ బి.పి.ఎఫ్ నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన బీసీ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ధర్నా ను విజయ వంతం చేసిన ప్రతి అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మానవత్వం మరిచిపోయి నీచంగా మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులపై మాజీ మంత్రి పువ్వాడ మండిపాటు..







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మహోన్నత వ్యక్తి..అయన చనిపోయిన తర్వాత నేనే పదిరోజులు బాధపడ్డ.. మాగంటి గోపినాథ్ చనిపోయి భార్య సునీత ఏడుస్తుంటే సానుభూతి చూపించకపోగా ఓట్ల కోసం కావాలని ఏడిపిస్తున్నారు అని మంత్రులు సైతం మాట్లాడటం సిగ్గు చేటు అని పువ్వాడ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నీచపు ఆలోచనలు చేస్తూ గెలవాలని కుట్రలు చేస్తుందని అన్నారు.గోపినాథ్ గారి పిల్లలు తండ్రి పోయి పుట్టెడు బాధలో ఉండి తల్లి కోసం ప్రచారం చేస్తుంటే వారి మీద కేసులు పెట్టి భయందోళనకు గురిచేస్తున్నారని అన్నారు.ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మాగంటి సునీత గోపినాథ్ గెలుపు ఖాయమని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సునీత గోపినాథ్ గెలిపించి కేసీఆర్ కి గిఫ్ట్ గా ఇస్తామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

# కమల్ రాజ్‌కు కేటిఆర్,హరీష్ రావు శుభాకాంక్షలు

**ఖమ్మం సూర్య ప్రతినిధి**
బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మరియు హరీశ్ రావు ...





# లైంగిక వేధింపులు, పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
చట్టాలు- హక్కుల'పై బాలికలు విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకునేలా అవ గాహన కల్పించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

శనివారం మధిరలోని షెడ్యూల్డ్ తెగ హాస్టల్ మరియు తిరుమలాయపాలెంలోని ఎస్టీ బాలికల హాస్టల్‌ను సందర్శించిన పోలీస్ అధికారులు విద్యార్థుల భద్రత లైంగిక వేధింపులు, పోక్సో చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# మిరపలో పచ్చ తెగుళ నివారణ చర్యలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరప లో వచ్చు తెగుళ్లకు నివారణ చర్యలు ముఖ్యంగా మిరప వేరు కుళ్ళు వచ్చే అవకాశం ఉంది దీని నివారణ చర్యల్లో ముఖ్యమైనది 1.నీటి యాజమాన్యం అనగా ఎక్కువ నీటి తడులు ఇవ్వకుండా ఉండాలి. 2.వేరుకుళ్ళు తో ఎండిపోయిన లేదా చనిపోయిన మొక్కలను వెంటనే వేళ్ళతో తీసివేయాలి 3.200 లీటర్ నీటిలో 5kg ట్రైకోడర్మా విరిడే మరియు 3 kg సూడోమోనస్ మరియు 10 kg బెల్లం కలిపి 24 గంటల తర్వాత అన్ని మిరప మొక్కల పాదులు తడుపుకోవాలి 4.కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3kg మరియు కోసైడ్ కాపర్ 2గ్రామ లీటర్ నీటిలో కలిపి లేదా రోకో 2గ్రామ లీటర్ నీటిలో పిచికారీ చేయాలని ఉద్యాన అధికారి పాలేరు డివిజన్ అపర్ణ తెలిపారు.

# ఉద్యోగుల జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు




**హైదరాబాద్- సూర్య ప్రతినిధి**
కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అక్టోబరు జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం ఇవాళ (శనివారం) కీలక ఉత్తర్వులు విడుదల చేసింది. ఆధార్ లింక్ చేయని ఉద్యోగులకు జీతం చెల్లించొద్దని సర్కార్ నిర్ణయం తీసుకుంది. పోర్టల్‌లో ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే అక్టోబరు జీతం కట్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని రేవంత్‌రెడ్డి సర్కార్ స్పష్టం చేసింది. అక్టోబరు 25వ తేదీ అర్ధరాత్రి లోపు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి అని తేల్చిచెప్పింది. ట్రెజరీ, వర్క్స్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, ప్రభుత్వ శాఖలు, యూనివర్సిటీలు, కార్పొరేషన్లు, సొసైటీలు అందరూ పాటించాలని కాంగ్రెస్ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ లింక్ చేయని వారి అక్టోబరు జీతాలు నిలిపివేయాలని ఆదేశించింది. ఈ సర్క్యులర్‌పై ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా సంతకం చేశారు. ఈ ఆదేశాలని ఉల్లంఘిస్తే తీవ్రంగా వ్యవహరిస్తామని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరించింది.

## అంబేద్కర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా

-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



4 లో..



సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 26, అక్టోబర్ 2025


# "ఎక్సలెంట్" గా విస్తరిస్తున్నారు

- ముప్పై ఏళ్ల క్రితం మొదలైన ప్రస్థానం
- విద్యారంగంలో దూసుకుపోతున్న త్రిమూర్తులు
- ఎందరో విద్యావంతులను తీర్చిదిద్దిన విద్యాలయం
- జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్న వైనం









**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** వందమంది విద్యార్థులతో సుమారు ముప్పై సంవత్సరాల క్రితం మణుగూరు పైలట్ కాలనీలో ప్రారంభమై నేడు సుమారు నాలుగు వేలమందికి పైగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ...ఎంతో మంది విద్యావంతులను తీర్చిదిద్ది విద్యాలయాల్లో జిల్లాకే ఆదర్శంగా నిలిచి అంచెలంచెలుగా విస్తరిస్తున్న ఎక్స్ లెంట్ విద్యాసంస్థల విజయగాధపై లిసూర్య పత్రికలి అందిస్తున్న ప్రత్యేక కథనం...

2 లో..

## సిపిఐ వందేళ్ల ఉత్సవాల జయప్రదానికి కదలిరండి

- గడపగడపకు శతవసంతల ఉత్సావాల సమాచారం చేరవేయాలి
- డిసెంబర్ 26న ఖమ్మంనగరంలో జాతీయస్థాయి బహిరంగసభ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ప్రచారం కార్యక్రమాలు

2 లో..





2 లో..

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

## ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

**సుజాతానగర్, సూర్య(మేజర్ న్యూస్) -** ప్రతి ఒక్క విద్యార్థి ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్వి పాటిల్ అన్నారు. మండలంలో వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వర రావు,సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని సాఫ్ట్వేర్ రంగంలో కొత్త కొత్త టెక్నాలజీ లు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు.

## గంజాయి రవాణా కేసుల్లో నిందితుడు శివశంకర్ పై పీడియాక్ట్

- జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన పోలీసులు
- సీఐ శ్రీలక్ష్మి,ఎస్సై రవి ని అభినందించిన జిల్లా ఎస్పి రోహిత్ రాజ్

2 లో..



**జూలూరుపాడు,సూర్య(మేజర్న్యూస్)** -ప్రభుత్వ నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన దుగ్గేంపూడి శివశంకర్ పై జూలూరుపాడు పోలీసులు పీడీ యాక్ట్ కేసు నమోదు చేసారు. శివశంకర్ పై పలు పోలీస్ స్టేషన్లలో అక్రమ గంజాయి రవాణాపై కేసులు నమోదైయ్యాయి.

# "ఎక్సలెంట్ "గా విస్తరిస్తున్నారు




. సింగరేణి ప్రాంతమైన మణుగూరు పట్టణంలోని పైలట్ కాలనీ ఏరియాలో వందమంది విద్యార్థులతో సుమారు ముప్పై ఏళ్ల క్రితం 1997 వ సంవత్సరంలో విద్యపై మక్కువతో మహమ్మద్ అఫ్జల్ బాషా ఎక్స్ లెంట్ అనే పేరుతో ఓ స్కూలును ప్రారంభించారు. చదువుకే ప్రాధాన్యతనిచ్చి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ జీవనం సాగించేవారు. అకస్మాత్తుగా ఆయన మరణాంతర%శీ% కుమారులు ఖాదర్, యూసఫ్,యాకుబ్ లతో పాటు కుమార్తె భానులు తండ్రి స్థాపించిన విద్యాలయం బాధ్యతలను తీసుకుని స్కూలును కొనసాగించారు. సంకల్పం మంచిదైతే ఏదైనా విజయతీరాలకు చేరి తీరుతామని నిరూపించారు. పైలట్ కాలనీ నుండి ప్రారంభమైన వారి ప్రస్థానం అంచెలంచెలుగా ఎదుగుతూ..వందమంది విద్యార్థులతో ప్రారంభమైన ఎక్స్ లెంట్ విద్యాసంస్థలు నేడు మణుగూరులో పైలట్ కాలనీ,పివి కాలనీ, సి టైపు,అశ్వాపురం, ఈ. బయ్యారం బ్రాంచీలలో నాలుగు వేల మంది విద్యార్థులతో విరాజిల్లుతోంది. అంతే కాకుండా కరకగూడెం గ్రామంలో ఎక్స్ లెంట్ ప్లే స్కూల్ ను కూడా ప్రారంభించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకే వ్యాపించి ఉన్న వీరి విద్యా సంస్థలు త్వరలో ములుగు జిల్లాలో కూడా వ్యాపించనున్నాయి.ఏజెన్సీ ప్రాంతంలో విద్యా సంస్థలను స్థాపించి అనేక మంది విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేసిన ఎక్స్ లెంట్ విద్యాసంస్థలను అనేక అవార్డులు కూడా వరించాయి.

# సిపిఐ వందేళ్ల ఉత్సవాల జయప్రదానికి కదలిరండి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- దేశ స్వతంత్ర పోరాటం నుంచి పురుడుపోసుకొని ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని నవభారత నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించిన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందంబంగా జరుగుతున్న శత వసంతోత్సవాకు అన్నివర్గాల ప్రజలు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరగనున్న జాతీయ స్థాయి ఉత్సావాలను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని శనివారం అయన ప్రారంభించారు. పట్టణంలోని రామవరం ఏరియా ప్రచార కార్యక్రమం, నిధివసూళ్ల కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వందేళ్ల ఉత్సావాలు ఖమ్మం నగరం వేదికవుతోందని, 40దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ రాష్ట్రాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులు ఈ ఉత్సావాల బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుంచి లక్ష మందిని తరలించేందుకు లక్షయంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్నికేంద్రాల్లో ప్రచార కార్యక్రమాలు, నిదివసోళ్లను కార్యక్రమం ప్రారంభమయ్యని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విజయాంతంకోసం అన్నివర్గాల ప్రజలు తోడ్పాటునందించాలని అయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, నాయకులు గోపికృష్ణ, డబ్బెట్టి గురుమూర్తి, పాటి మోహన్, గుత్తుల శ్రీనివాస్, గుగులోత్ నగేష్, తూముల శ్రీనివాస్, ఖయూమ్,జలీల్, కృష్ణ, బాలాజీ, కోరిమి సురేష్ దితరులు పాల్గొన్నారు.

## నేడు సత్తుపల్లి లో జరిగే " మెగా జాబ్ మేళా "

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో, సత్తుపల్లి సింగరేణి వారి సహకారంతో నేడు " మెగా జాబ్ మేళా "ను రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్‌లో నిర్వహించనున్నారు.ఈ క్రమంలో ఏర్పాట్లు ను సింగరేణి డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) కే వెంకటేశ్వర్లు, డాక్టర్ మట్టా దయానంద్ స్వయంగా పరిశీలించి, పలు సూచనలు తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు.ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ.నరసింహారావు, జివిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) -సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని శ్రీ విద్యాభ్యాస ఎడ్యుకేషనల్ ఛారిటీ ట్రస్ట్ మరియు శ్రీ సత్య సాయి దివ్యాంగుల పాఠశాలలో బుధవారం ఒకే రోజు రెండు చోట్ల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.డిజిఎం పర్సనల్ ఎస్ రమేశ్ మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం ప్రతి సంవత్సరం ఉచిత వైద్య శిబిరాల కోసం ఒక షెడ్యూల్ రూపొందించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 86 విద్యార్థులు వైద్య సేవలు అందించారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలం

**-టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**-ఘనంగా మైనారిటీ మండల ఉపాధ్యక్షుడు సైఫుద్దీన్ జన్మదిన వేడుకలు**



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం నియోజకవర్గం , సుజాతనగర్ మండలం,బేతంపుడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ మండల ఉపాధ్యక్షుడు సైఫుద్దీన్ జన్మదిన వేడుకలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు స్వగృహంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు సైఫుద్దీన్ తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం సైఫుద్దీన్ ను శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ వేడుకలో తేజావత్.శ్రీను, తేజావత్. సాయి పాల్గొన్నారు.

## గంజాయి రవాణా కేసుల్లో నిందితుడు శివశంకర్ పై పీడియాక్ట్

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ సూచనలతో బూర్గంపాడు మండలం సారపాక,తాళ్లగొమ్మూరుకు చెందిన నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదుకై జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దొబ్బల శ్రీలక్ష్మి ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు. అక్రమ ధనార్జనే ధ్యేయంగా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడు శివశంకర్ రెడ్డిపై బూర్గంపాడు, జూలూరుపాడు,హైదరాబాద్ బాలనగర్ పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు చేయడం జరిగింది. తనపై ఉన్న కేసుల్లో జైలుకు జీవితం గడిపిన అనంతరం శివశంకర్ తీరు మార్చుకోకుండా మరలా గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితుడిపై పీడి యాక్టును అమలు చేస్తూ ఈ నెల 23 గురువారం పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేసారు. ఉన్నతాధికారుల నుండి పీడియాక్ట్ ఉత్తర్వుల కాపీనీ అందుకున్న జూలూరుపాడు పోలీసులు చర్లపల్లి జైలు అధికారుల సమక్షంలో నిందితుడికి అందచేసారు. గంజాయిని అక్రమంగా రవాణా చేసి నిందితుడు శివశంకర్ రెడ్డి సంపాదించిన ఆస్తులను కూడా గతంలో కోర్టు ఆదేశాలతో జూలూరుపాడు పోలీసులు జప్తు చేయడం జరిగింది. గంజాయి కేసుల్లోని నిందితుడిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు పీడియాక్ట్ ను నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఈ తరహా నేరస్తుల వలన ఎంతో మంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును ఛిద్రం చేసుకుంటున్నారని,గంజాయి సమూల నిర్మూలన కొరకు జిల్లా పోలీస్ శాఖ తరపున చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు,జిల్లా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పాడే వ్యక్తులను గుర్తించి వారిపై పీడియాక్టులను నమోదు చేయనున్నామని తెలిపారు. నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడి యాక్ట్ నమోదయ్యేలా కృషి చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, ఎస్సై రవి,పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు.

## ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకుంటే ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునన్నారు. నూతన విద్యార్థులకు రెండో సంవత్సరం విద్యార్థులకు మార్గ నిర్దేశం చేయాలన్నారు.దేశం అభివృద్ధి చెందాలంటే సైంటిస్టులు ఫార్మర్ల పాత్ర ఎంతగానో ఉందని కావున విద్యార్థులు ఆ వైపు దృష్టి సారించాలన్నారు. సివిల్స్ లో రాణించాలనుకునే విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అదే విధంగా ప్రత్యేకంగా తరగతులు చెప్పేందుకు సైతం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులకు గ్రూప్ వన్ ఆఫీసర్ భానోత్ పృథ్వి మాట్లాడుతూ బీటెక్ విద్యను అభ్యసించేవారు ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష సాధనకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఎన్పిటిఈఎల్,స్వయం కోర్స్ ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతయాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్.రమేష్, శ్రీకాంత్, సైదయ్య, బాబురావు లక్పతి, హెచ్ఓడి లు మునీర్, రవికిరణ్, కృష్ణమోహన్, వినోద్, వెంకటేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

**-ఘనస్వాగతం పలికిన ఆలయ అర్చకులు**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్‌న్యూస్)- కాకతీయుల కాలంనాటి మణుగూరు శ్రీ నీలకంటేశ్వరస్వామి ఆలయంలో శనివారం నాగుల చవితి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం మరియు అయ్యప్ప స్వామి, శివ స్వామి, ఆంజనేయ స్వామి దీక్షలు చేపట్టే స్వాముల సౌకర్యార్థం నిర్మించిన స్నానాల గదులను, మరుగుదొడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా,శివాలయం కమిటీ మెంబర్లు అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ పై యుద్ధంలో... విద్యార్థులు

**-పోలీసులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
**గంజాయి రహిత తెలంగాణాలో భాగస్వామ్యం కావాలి**
**- డిఎస్పీ రవీందర్ రెడ్డి**





**మణుగూరు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)–** చైతన్యం పేరుతో జిల్లా ఎస్పీ డాక్టర్ రోహిత్ రాజు డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమం ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేసి డ్రగ్స్ రహిత తెలంగాణా ఊపందుకుంది. డ్రగ్స్ పై యుద్దానికి విద్యార్థులు సైతం సై అంటున్నారు. ఈ నెల 15 నుండి వచ్చే నెల 15 వతేదీ వరకు చేపట్టిన గంజాయి నిర్మూలన కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సి ఐ నాగబాబు, ఎస్సై నగేష్ ల నేతృత్వంలో పలు కాలేజీల విద్యార్థులతో మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు..అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై యువత పెడదోవన పడకుండా వారి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. నిషేధిత గంజాయి ఉన్నట్టు సమాచారం తెలిసినా, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ ఉపయోగిస్తున్నట్లు తెలిసిన వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. 24 గంటలు పోలీసులు మీకు అందుబాటులో ఉంటారు సమాచారం అందించిన వారి వివరాలను కూడా గోప్యంగా ఉంచుతామని, డ్రగ్స్ రహిత తెలంగాణా నిర్మాణంలో అందరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. కార్యక్రమంలోని పలు కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు విజయవంతం చేయండి

**-పట్టణ కార్యదర్శి సుధాకర్**



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)– సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు డిసెంబర్ 26 న ఖమ్మంలో జరగనున్నాయని, 5 లక్షల మందితో జరుగు సిపిఐ బహిరంగ సభను జయ ప్రదం చేయాలని మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ కోరారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో శివలింగాపురం గ్రామంలో శత జయంతి వేడుకల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు.అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. వంద సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీ సీపీఐ అని,తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దన్నారు.దున్నేవానికే భూమి నినాదం తో దొరల గడిలను బద్దలు కొట్టి పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐదన్నారు. అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. డిసెంబర్ 26వ ఖమ్మం నగరంలో జరుగు భారీ బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యకులు రాయల భిక్షం, కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు, బోసెట్టి సంపత్,లు పాల్గొన్నారు.

# గుంతలమయం రామానుజవరం

**-గుంతలవద్ద సెల్ఫీలతో బీఆర్ఎస్ నేతలు**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపు మేరకు ప్రధాన రహదారిపై "గుంతల సెల్ఫీ" కార్యక్రమంలో గులాబీ శ్రేణులు వేగాన్ని పెంచారు. మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను సెల్ఫీల ద్వారా బీఆర్ఎస్ నాయకులు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.శనివారం గ్రామశాఖ అధ్యక్షులు లేళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో సెల్ఫీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ తడికమళ్ళ ప్రభుదాస్, బీసీ సెల్ మణుగూరు మండల అధ్యక్షులు అక్కి నరసింహారావు యువ నాయకులు సిద్దు ప్రజా సమస్యలపై గళం విప్పారు. మణుగూరు నుండి ఏటూరునాగారం వరకు వెళ్ళే రహదారి ప్రస్తుతం పూర్తిగా గుంతలతో నిండిపోయి ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మారిందని, ప్రభుత్వం రహదారుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ రహదారి ప్రజల జీవనానికి ముఖ్యమైనది కావున వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**-సిపిఎం ఆధ్వర్యంలో పత్తి పంటల సందర్శన**

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – పత్తి రైతు ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొందని,బూర్గంపాడు మండలంలో పత్తి రైతులు బతికే పరిస్థితి లేదని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. టేకుల చెరువు రైతు తేజావత్ బద్రుకు చెందిన పత్తి పొలాలను సిపిఎం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు పత్తి రైతులు బతికే పరిస్థితి లేకుండా ఉందని ఈ సంవత్సరం పత్తి విత్తనాలు వేసిన దగ్గర నుండి ఒకటే వర్షాలు కురవడం వల్ల పత్తి చేలు ఊట పుట్టి పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు.రైతు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేద న్నారు.ఈ సంవత్సరం దళారి చేతిలో మోసపోయే పరిస్థితి ఉందని, పత్తి కింటా రూ.4000 నుండి రూ.4500 మాత్రమే రైతులకు ఇస్తున్నారన్నారు. సిసి ద్వారా పత్తి కొనుగోలు చేయాలని, క్వింటాలకు రూ 8వేలు ఉంటేనే రైతు బతికే పరిస్థితి ఉందన్నారు. రైతును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని, అధికారులు దళారులపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతు పండించిన పంటకి గిట్టుబాటు రేటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గుంటక కృష్ణ , పాండవుల సైదమ్మ,తేజవత్ వసంత, ఇస్లావత్ నాగేశ్వరావు తేజవత్ రాకేష్ తేజావత్ సకురు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామగ్రామాన సిపిఐ శతవసంతోత్సవాల జరపాలి

**-డిసెంబర్ 26న ముగింపు ఉత్సవాలు**

**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్ )– గ్రామగ్రామాన సిపిఐ శతవసంత ఉత్సావాలు సంబరంగా జరుపోకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరిభవన్'లో శనివారం జరిగిన లక్ష్మీదేవిపల్లి సిపిఐ మండల సమితి సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిసెంబర్ 26నాటికి పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకొంటోందని,ఈ సందర్బంగా ప్రతి గ్రామంలో జెండావిష్కరణలు జరిపి పార్టీ పోరాట చరిత్రను ప్రజలకు వివరించాలన్నారు. ఖమ్మంలో 26న జాతీయ స్థాయి ముగింపు ఉత్సావాల బహిరంగ సభ జరగబోతోందని జిల్లా నుంచి లక్ష మందిని తరలించే దిశగా పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సభకు 40దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, మామిడాల ధనలక్ష్మి, రత్నకుమారి, దార శ్రీనివాస్, నూనావత్ గోవిందు, పూర్ణచందర్ రావు, శాపావత్ రవి, కళ్లెం సత్యనారాయణ,కుంజా రాంబాబు, దేవరగట్ల రాంబాబు, కరం జనార్దన్, వెంకటనర్సయ్య, మంద నిర్మల, మిర్యాల రాము, సంగం రాము, జర్పుల హరి, జర్పుల మురళి, ధనుంజయ్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బావ్ సింగ్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన గులాబీ జెండాల రెపరెపలు



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–భారత రాష్ట్ర సమితి కేంద్ర ,జిల్లా పార్టీ ల ఆదేశానూసారం టిఆర్ఎస్ ఇల్లందు మండల మాజీ అధ్యక్షులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీరా భావు సింగ్ ఆధ్వర్యంలో గ్రామంలో జండాలను ఎగురవేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బానోత్ హరిప్రియా నాయక్ ఆదేశానుసారం శనివారం స్థానిక ఇల్లందు మండలం, రొంపెడు గ్రామంలో బిఆర్ఎస్ గులాబీ జెండాను ఎగరవేసారు.ఈ సందర్భంగా బావ్‌సింగ్ నాయక్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడడం కచ్చితంగా జరుగుతుంది అనీ, 6గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అది రుజు అవడం ఖాయమని, రాబోయే బిఆర్ఎస్ గెలుపుకు నిదర్శనంగానే పార్టీ ఆదేశానుసారం గులాబీ జెండాను ఎగరవేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అజ్మీరరాంబాబు, గూగులోత్ సోమన్న, బానోత్ గణేష్, అజ్మీర భార్గవ్, మూడుహరియా, మంద శ్రీధర్, బానోతురాంజీ, గలిగ కృష్ణ, సుర్నపాకశంకర్, బానోతు రమేష్, అజ్మీరా రవి, వంకుడోత్ అశోక్, అజ్మీర హరి, మూడు బాలాజీ, వంకుడోత్ సిరియా, జర్పుల మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**బూర్గంపాడు,సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రమైన బూర్గంపాడులోని అంబే ద్కర్ కాలనీకి చెందిన సమస్యలను దశలవా రీగా పరిష్కరిస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బూర్గంపాడు 228 బూత్ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ కాలంలోని సమస్యలను పరిష్కరి స్తానని కావలసిన సీసీ రోడ్లు మంజూరు చేస్తానని తెలిపారు. కిన్నెరసాని రహదారికి నూతన రోడ్డు ఏర్పాటు చేస్తానని తెలిపారు. కాలనీలో అర్హులైన వారందరికీ ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఆయన హామీనిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు 228 బూత్ కన్వీనర్ అలవాల దుర్గాప్రసాద్, కో కన్వీనర్ నందిపాటి వెంకటేశ్వర్లు, బూత్ ఇంచార్జ్ కేసుపాక రాజేష్,పెరుమాళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం

**-నిరుపేదింటి ఆడబిడ్డల పెళ్ళికి కల్యాణలక్ష్మితో ప్రభుత్వ అండ**
**-మంచిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలువాలి**
**-ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య**





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఇల్లందు మున్సిపాలిటి పరిధి, మండలంకు చెందిన 44మంది లబ్ధిదారులకు శనివారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కనకయ్య చేతులమీదుగా కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం పండుగలా జరిగింది.ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వంలో పేదింటి ఆడబిడ్డలకు పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరిట రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆర్ధికభరోసా అందజేస్తుందనీ తెలిపారు. ఇల్లందు మున్సిపాలిటీతో పాటు మండలంకు చెందిన 44మంది లబ్ధిదారులకు రూ.44.51 లక్షల చెక్కులను అందజేశారు. రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్న ప్రజాప్రభుత్వంపై ప్రతిపక్షాలు పసలేని నిందలు చేస్తున్నాయని ప్రజాసంక్షేమం ధ్యేయంగా ముందుకు సాగుతున్న తమ ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, ఇల్లందు టౌన్, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్, పులి సైదులు, మాజీ వైస్ ఎంపిపి మండలరాము, మాజీ మున్సిపల్ చైర్మెన్ యదలపల్లి అనసూర్య, మాడుగుల సాంబమూర్తి, గందె సదానందం, మండల టౌన్, ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, సుదర్శన్ కోరీ, జాఫర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఈసం లక్ష్మణ్, నాయకులు పాయం క్రిష్ణప్రసాద్, ప్రసన్నకుమార్ యాదవ్, తాటి భిక్షం, తాటి రాంబాబు, కల్తి పద్మ, పాయం స్వాతి, బానోత్ శారద, పాయం లలిత, మోకాళ్ళ వెంకటమ్మ, మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, రమాదేవి, ఎమ్మార్వో రవికుమార్, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఏ బకాయిలు సకాలంలో చెల్లించి పిఆర్‌సి ప్రకటించాలి

**-టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్**

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ బకాయిలను సకాలంలో చెల్లించి పిఆర్సిని ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు అగ్గి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాలలకు తనిఖీ బృందాల పేరుతో ఉపాధ్యాయులను డిప్టేషన్ తీసుకోవడం వల్ల ఆయా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుందన్నారు. పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయకుండా ఉపాధ్యాయులని తనిఖీ పేరుతో తీసుకోవడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమీ లేదన్నారు.కాంప్లెక్స్ స్థాయి నుండి సిఆర్పిలు, ఎంఈఓలు డీఈవోలు ఖాళీలు భర్తీ చేసి పర్యవేక్షణ చూడాలన్నారు. ఇప్పటికే పాఠశాలలో ఆన్లైన్ పేరుతో ఉపాధ్యాయులపై పని భారం పెరిగి బోధనా సమయం వృధా అవుతుందన్నారు.ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ప్రమోషన్స్ పండిట్ పీటీల అబ్రిడేషన్ చేపట్టాలని కోరారు. సిఆర్టిల శాలరీలు వెంటనే విడుదల చేయాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. 2008 డీఎస్సీ ఉపాధ్యాయుల జీతాలు వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు డి.నాగేశ్వరరావు, కాంప్లెక్స్ హెచ్ఎం బాబులాల్, జి.వీరన్నబాబు,ఈ.సమ్మక్క శారదామని,వేణు, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



## 42% రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాలు.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేంతవరకు బలమైన ఉద్యమాలు చేయాలని టేకులపల్లి మండల బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ లక్కినేని సురేందర్ రావు శనివారం పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం సమావేశం లో,మండల బీసీ కుల సంఘాల ,ఐక్యవేదిక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాలలో తిరిగి ,బీసీ రిజర్వేషన్ కోసం అందరిని కలుపుకొని, పోరాటాన్ని ఉధృతంగా చేయాలన్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసేదాకా పోరాడాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాలంటే రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ఆమోదం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. దేశంలో ఎవరు రాజ్యా ధికారంలోకి రావాలన్నా అత్యధికంగా ఉన్న బీసీలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిసిలు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సేవలు మరువలేనివి

**-పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో డీఎస్పీ చంద్రభాను**





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు శనివారం ఉదయం ఇల్లందు పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ మేరకు పోలీసులు విద్యార్థులు, యువకులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, సీఐ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ పోలీసు అమరవీరులు దేశానికి వారు చేసిన త్యాగాలు మరువలేనివి కొనియాడారు. అనంతరం డ్రగ్స్ కు విద్యార్థులు యువత దూరంగా ఉండి ఉన్నతలక్ష్యాల దిశగా కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు సూర్యం, హసీనా, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకండి

**-రహదారులు మరమ్మత్తు చేయండి.**
**-టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు.**



అశ్వాపురం, సూర్య(మేజర్న్యూస్)- మండల పరిధిలో పాలవాగు నుండి మిట్టగూడెం వరకు, ఆర్ అండ్ బి రహదారి అధ్వానంగా ఉన్నాయని అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని టిఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకులు గద్దల రామకృష్ణ డిమాండ్ చేసారు.ప్రధానంగా, మొండికుంట, గొల్లగూడెం ఎస్ఆర్పి కెనాల్ సమీపంలో, సీతారాంపురం జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో రోడ్డు అడుగులోతు గుంతలుగా ఏర్పడుతూ తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు.ఈ మధ్యకాలంలో బస్సు ,ద్విచక్రలు, పలు రకాల వాహనాల ప్రమాదంలో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం, కొందరు క్షతగాత్రులుగా ఆసుపత్రిపాలై అంగవైకల్యంతో జీవిస్తున్నారు వారన్నారు. నిత్యం రద్దీగా ఉండే కొత్తగూడెం టు మణుగూరు రహదారని అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల యువజన, ఎస్సీ సెల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర 4వ మహాసభలనువిజయవంతం చేయండి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 28,29 ,30 తేదీలలో కొత్తగూడెం జిల్లాలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ శనివారం విద్యార్థులకు పిలుపునిచ్చారు.టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడారు.రాష్ట్రంలో విద్యారంగానికి,మంత్రినికేటాయించే పరిస్థితి కనబడటం లేదని, రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు లోకేశ్ ,తరుణ్, ఉష,దిలీప్ ,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలి



ఇల్లందు, ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని ఇల్లందు నియోజకవర్గ నాయకులు ఈసం నరసింహారావు కోరారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ ఉద్యమాలు చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ బిసి ప్రజలను గౌరవించి బీసీ బిడ్డకు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చి గౌరవించిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకున్నదన్నారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుని ప్రకటించిన బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు కూడా అగ్రకులాలకు టికెట్లు ఇవ్వడంతో బిజెపి బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా అగ్రకులాల పక్షం అనేది బట్టబయలు అయిందన్నారు. బీసీ ప్రజలు గమనించి ఈ రాష్ట్రంలో మీ ఉనికిని మీ ఉద్యమాన్ని కాపాడుకోవాలంటే మీ రిజర్వేషన్లు మీకు దక్కాలంటే మీ ఓటు బిసి బిడ్డ అయినటువంటి నవీన్ యాదవ్ కు ఓటు వేసి బీసీల సత్తా చూపించాలనీ, ఈ రెండు పార్టీలను బీసీ ప్రజలు తిరస్కరించారని బిసి ప్రజలు ఐక్యత చాటి బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. జూబ్లీహిల్స్ లో అగ్రకులాల వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిస్తే మీ బీసీ ఉద్యమానికి అర్థం లేకుండా పోతుందనీ, మొన్నటి వరకు బీసీ ఉద్యమంలో మాట్లాడిన బిజెపి బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు అగ్రకులాలకు ఓటేయాలని ప్రచారం చేస్తున్నారు. ఇది మరీ దౌర్భాగ్యమైన పరిస్థితి అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బీసీలంతా ఏకమై గెలిపించాలని నరసింహారావు కోరారు.

# సిపిఐ శతాబ్ది వేడుకలను ఘనవిజయవంతం చేయండి

## –సరెడ్డి పుల్లారెడ్డి పిలుపు



**పినపాక,సూర్య(మేజర్ న్యూస్)–** డిసెంబర్ 26న ఖమ్మంలో జరగబోయే సిపిఐ శతాబ్ది ముగింపు మహాసభను చరిత్రాత్మకంగా విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పినపాక మండల సిపిఐ కార్యవర్గ, ముఖ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ సభలో సుమారు ఐదు లక్షల మంది పాల్గొననున్నారని తెలిపారు. సిపిఐ 100 ఏళ్ల చరిత్ర, పోరాటాలను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. ఒకవైపు ప్రచారం కొనసాగిస్తూ, సభ విజయవంతం కోసం అవసరమైన నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేవదళ్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఇతర జాతీయ నాయకులు, సుమారు 40 దేశాల ప్రతినిధులు హాజరవనున్నారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, రైతులు, కర్షకులు, గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజలు సన్నద్ధం కావాలని పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గద్దం మనోహరాచారి, పత్తిపాటి నాగేశ్వరరావు, తంగిల్లపల్లి వెంకన్న, మన్నెం ఐలయ్య, కారం సురేష్, రమేష్, పళ్ళ నాయుడు, వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర, జాతీయ స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలు ఏర్పాట్ల పరిశీలన



పినపాక,సూర్య(మేజర్‌న్యూస్)– నవంబర్ 8,9,10 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడుళ్ల బయ్యారంలో జరగనున్న రాష్ట్ర, జాతీయ స్థాయి పాఠశాలల అండర్ 17 బాలబాలికల కబడ్డీ పోటీల ఏర్పాట్లను జిల్లా పాఠశాల క్రీడల కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు క్రీడా మైదానం, వసతులు, పాల్గొనే విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, పామర్తి శ్రీనివాస్, సాగర్, పి.అనిల్ కుమార్, ఆదినారాయణ, వరలక్ష్మి, రాములమ్మ, పినపాక విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, రాష్ట్ర, జాతీయ క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరన్న, కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పినపాక మండల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి పంటలు

–పంట పొలాలను పరిశీలించిన అఖిల భారత ఐక్య రైతు సంఘ బృందం

–ఎకరాకు రూ 50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్




జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – అకాల వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటలను శుక్రవారం అఖిల భారత ఐక్య రైతు సంఘ బృందం పర్యటించారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి పంట పొలాలను పరిశీలన చేసిన అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ,అఖిల భారత ఐక్య రైతు సంఘం కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి భానోతు ధర్మ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలతొ పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం నష్టపోయిన పత్తి పంట ఎకరాకు రూ 50 వేల నష్టపరిహారం అందివ్వాలని డిమాండ్ చేసారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నాటి నుండి పంటకు పెట్టుబడులు అధికమయ్యాయని, తీవ్ర వర్షాలతో పత్తి పంట దెబ్బతిని దిగుబడి తగ్గిందని పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పులు తీర్చలేని పరిస్థితి ఉందన్నారు. రైతుల పంటలకు రూ 50వేలు అందించి ఆదుకోవాలని కోరారు. రైతురుణ మాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, రుణమాఫీ చేసి చేసి కొత్త రుణాలు ఇవ్వాలని అన్నారు. స్వామినాథన్ సిఫార్సు ప్రకారంగా పత్తికి కనీస మద్దతు ధర రూ 10,500 లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ పనులను తక్షణమే ప్రారంభించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. అధిక వర్షాలతొ పొలాలకు వెళ్లే దారులు కోతకు గురై రైతాంగం రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనివల్ల పండిన పంట ఇంళ్లకు తెచ్చే పరిస్థితి లేదని,మండలంలోని పంట పొలాలకు వెళ్లే రహదారులకు ప్రభుత్వం మరమ్మతులు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, మండల నాయకులు రాయల సిద్ధు,ఇరప రాములు, ఎస్ మధు, అనసూయ, వెంకటమ్మ, పుష్ప, ధనమ్మ, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో సెక్యూరిటీ సమస్యలని పరిష్కరించాలి

–ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని ఎస్ అండ్ పిసిలో కార్యాలయంలో ఐఎన్టిటీయుసి పిట్ కార్యదర్శి ఈ. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ శనివారం సెక్యూరిటీ ఆఫీసర్ వి.అభిలాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో కొత్తగూడెం ఏరియాలో సెక్యూరిటీకి సంబంధించిన సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. సమస్యలపై సానుకూలంగా వారు స్పందిస్తూ త్వరలో పరిష్కారం అయ్యేవిదంగా చూస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ జయరాజ్.హనుక్ రాజ్, జనార్ధన, యం.సీతారాం, రమేష్, బాలాజీ, త్రిపాటి, సురేష్, సుధాకర్ రెడ్డి, జక్కుల సత్యనారాయణ, సంజయ్, సెక్యూరిటీ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సూక్ష్మ ఆహార తయారీ పరిశ్రమల ఏర్పాటు పై మహిళలకు శిక్షణ



**పినపాక,సూర్య(మేజర్‌న్యూస్)–**మండల కేంద్రంలోని స్వశక్తి మండల సమైక్య కార్యాలయంలో శనివారం ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ వ్యాపార పథకంలో భాగంగా మహిళలు, లబ్ధిదారులకు ఆహార పదార్థాల తయారీ, కొర్రమీను చేపల పెంపకం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సమ్మక్క హాజరై పాల్గొన్న మహిళలకు ప్రత్యక్ష మార్గదర్శకత్వం అందించారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్ పథకం ద్వారా గ్రామీణ మహిళలు, సూక్ష్మ పారిశ్రామిక వేత్తలకు ఆత్మనిర్భరత కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఆహార పదార్థాల విలువ ఆధారిత ఉత్పత్తులు, చేపల పెంపకం వంటి రంగాల్లో ఉన్న అవకాశాలు, రుణ సౌకర్యాలు, మార్కెట్ అనుసంధానం వంటి అంశాలపై వివరమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకయ్య, కరకగూడెం ఏపిఎం వినోద్ క్రాంతి, పినపాక ఏపీఎం విజయ, సిసిఎస్ ప్రసాద్, సాంబశివరావు, వెంకటలక్ష్మి, వివోఏలు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చెట్ల పొదల్లోకి దూసుకుపోయిన కారు

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు మండలం తోగూడెం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది . శనివారం సాయంత్రం కారు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకుపోయినది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే గమనించిన వాహనదారులు 108 కు, పోలీసులకు సమాచారం అందించి మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారి వివరాలు తెలియాల్సి ఉంది.



# మత్తు పై మహా యుద్ధం

-ముమ్మరంగా నియంత్రణ చర్యలు
-అణువణువునా గాలింపు
-విస్తృతంగా చైతన్య పరిచే కార్యక్రమాలు







అశ్వారావుపేట టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట పట్టణ వ్యాప్తంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసులు ఏ ఒక్క దారిని వదలటం లేదు.ప్రత్యేకమైన నివారణ చర్యలు, ప్రతి ప్రదేశంపై ప్రత్యేక నిఘా,ప్రజల యువత భాగస్వామ్యంతో డ్రగ్స్ పై చైతన్యం కార్యక్రమాలు విస్తృతంగా ప్రజలలోనికి తీసుకెళ్ళారు. పోలీసులు మాదకద్రవ్యాల వ్యాప్తిని అణచివేయడానికి ముమ్మరంగా తనిఖీలు జరుపుతున్నారు.ప్రతి వీధి, సందుల్లో,ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయగా,అనుమానాస్పద ప్రదేశాల్లో అణువణువునా గాలింపు చేపట్టారు. “చైతన్యం వార్ ఆన్ డ్రగ్స్” కార్యక్రమం ద్వారా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవగాహన ర్యాలీలు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. మాదకద్రవ్యాల ముప్పు నుంచి సమాజాన్ని కాపాడే దిశగా ప్రతి ఇంటికీ పోలీస్ చైతన్యం చేరుతోంది. ఎస్ఐ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో కౌన్సెలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించి, పాత ఎన్డీపీఎస్ కేసులు ఎదుర్కొన్న వ్యక్తులకు జీవన మార్పు సూచనలు అందించారు. “డ్రగ్స్ వాడకం జీవితాన్ని చీకటిలోకి నెట్టేస్తుంది” అనే సందేశంతో పోలీసులు సున్నితంగా వ్యవహరిస్తున్నారు.ప్రజల్లో భద్రతాపరమైన ఆలోచన పెంపొందించడమే ఈ చైతన్య దౌత్యం ప్రధాన లక్ష్యం. అశ్వారావుపేట పట్టణం మొత్తాన్ని డ్రగ్స్ రహిత ప్రాంతంగా మార్చడమే పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

**-నాకబంది,కార్డెన్ అండ్ సెర్చ్‌లో విస్తృత తనిఖీలు**

చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం” కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నిర్మూలనకై చైతన్యం కల్పించే ఉద్దేశంతో అశ్వారావుపేట మున్సిపాలిటీలోని వడ్డెర బజార్ కాలనీ వద్ద నాకాబంది మరియు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సెర్చ్ లో భాగంగా సుమారు 70 మోటార్ సైకిల్ ,4 ఆటోలు, 4 కారులు, ఆరు ట్రాక్టర్లు, రెండు లారీలు, బెల్టు షాపులను సోదా చేసి సుమారు 16 లీటర్ల మద్యాన్ని స్వాధీనపరచుకున్నారు.అదే విధంగా వడ్డెర బజార్ కాలనీ నివాసులందరికీ డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి వివరించి చైతన్య పరచేవిధంగా కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ పి నాగరాజు, అశ్వారావుపేట , దమ్మపేట ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగులమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





అశ్వాపురం, సూర్య(మేజర్‌న్యూస్)–మండలం గొంది గూడెం కొత్తూరు గ్రామం, సంద్రలబోడు బండ్ల సిరిగుట్ట ఆదివాసీల ఇలవేల్పు శ్రీ నాగులమ్మజాతరకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. అనంతరం ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గొందుగూడెం, బండ్ల సిరిగుట్ట వద్ద నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో భాగంగా నాగులమ్మ ఆశీర్వాదలతో మండల ప్రజలు ఎల్లవేళలా సుఖశాంతులతో, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్,, ఊసా అనిల్ కుమార్, బూరెడ్డి వెంకటరెడ్డికోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎండీ షర్ఫుద్దీన్, ఏనిక రవి తెల్లం వీరభద్రం, కాకా రాములు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జండా ఆవిష్కరణ..

కాంగ్రెస్ ప్రభుత్వ ధోరణిపై బీఆర్‌యస్ నాయకులు విమర్శలు..







దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, అశ్వరావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సూచన మేరకు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో శనివారం బీఆర్‌యస్ మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు.సందర్భంగా బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే దిశలో రూ 5 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ను మంజూరు చేయించి పనులను ప్రారంభించిన నేపథ్యంలో ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నాసిరకంగా సెంట్రల్ లైటింగ్ పనులను ఏర్పాటు చేయడంతో చిన్నపాటి వాహనాలు ఢీకొంటేనే సెంట్రల్ లైటింగ్ పోల్స్ నేలకు వరగడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు ఈ క్రమంలోనే ఇటీవల కురిసిన వర్షాలకు ప్రధాన రహదారులన్నీ పూర్తిగా దెబ్బతిని గుంతలు గుంతలుగా ఏర్పడడంతో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా హామీలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ దిశలోనే సంబంధిత క్షేత్రస్థాయి అధికారుల పర్యవేక్షణలో సెంట్రల్ లైటింగ్ పనులను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాన రహదారిలో చిన్నపాటి వాహనం ఢీకొని సెంట్రల్ లైటింగ్ పోల్స్ నేలకొరకడంతో ఆ ప్రదేశాన్ని బీ ఆర్ఎస్ నాయకులు సందర్శించి సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్య ధోరణిపై పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, పార్టీ మండల నాయకులు జలగం వాసు, నాయకుడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, మందలపల్లి మాజీ ఎంపీటీసీ దేవరపల్లి, అజయ్ కుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బుడే, యువజన విభాగ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ పాకనాటి శ్రీనివాసరావు, రెడ్డి మల్ల నాగయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా, బీసీ సంఘం నాయకులు తాళ్ల వెంకటేశ్వరరావు, ఉద్యమ నాయకుడు గాజుబోయిన శ్రీనివాసరావు, పాశం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన వనమా గాంధీ



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఇటీవల నూతన బాధ్యతలు స్వీకరించిన అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా విజయసింహారెడ్డి, తహశీల్దార్ గంట ప్రతాప్ ను వారి కార్యాలయాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ మండల ఆర్యవైశ్యులతో కలిసి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించి, స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులు మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని, శాంతిభద్రత పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్యులు జంగాల శ్రీనివాసరావు, దోసపాటి రాంబాబు, వేముల నగేష్, కొత్తగుండ్ల సీతయ్య, గొళ్ళ పుల్లారావు, వనమా శ్రీను, దోసపాటి శంకర్రావు, దారా ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు యాదల వెంకటేశ్వర్లు, భూక్యా చెన్నయ్య, పాల్గొన్నారు.



# కొమరారం పోలీసుల ఆధ్వర్యంలో చైతన్యం, డ్రగ్స్‌పై యుద్ధం

**-మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కలిగి ఉండాలి**
**-కొమరారం ఎస్సై నాగుల్ మీరా**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) - భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం చేపట్టిన చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా కొమరారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఉదయం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ అవగాహనా కార్యక్రమంలో గుండాల సిఐ లోడిగ రవీందర్, ఎస్సై నాగుల్ మీరా పఠాన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీవరకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా కొమరారం పోలీసుల ఆధ్వర్యంలో గవర్నమెంట్ పాఠశాల నందు విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా యువతకు అవగాహన కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు, యువత, విద్యార్థులు సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా చేసేవారి సమాచారం అందించి భాద్యతగల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని చెడుదారి పట్టకూడదని తెలిపారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణాచేస్తూ గానీ, విక్రయిస్తూ గానీ, సేవిస్తూగానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుని అవసరమైతే ఉన్నతాధికారుల అదేశాలతో పీడి యాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎస్సై నాగుల్ మీరా, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పండుగ



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని నంద తండ పంచాయతీ పరిధిలోగల జూబ్లీహిల్స్ సమీపంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ఆలయంలో ఉన్న పుట్ట వద్ద నాగుల చవితి సందర్భంగా నాగల చవితి పండుగను హాజ్మీరా సోని ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆమె స్థాపించిన సమ్మక్క సారలమ్మ ఆలయం లో ఉన్న పాముల పుట్టల వద్ద ఉదయం నుండి మహిళల పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలతో సందడి నెలకొంది.సోని తో పాటు మహిళలు నాగుపాము పుట్టల వద్ద పూజలు చేసి, నాగేంద్రుడికి పాలు పోసి, నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు చేసి తమ కుటుంబాలను చల్లంగా చూడాలని మొక్కుకున్నారు. మండల కేంద్రంలోని నందతండ జూబ్లీహిల్స్ సమీపంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ఆలయం లో ఉన్న పుట్ట వద్ద మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## జిల్లాస్థాయి యువ క్రీడాకారుల ఎంపికలు, సైన్స్ మేళ 2025

చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)- 29వ జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి కళాకారుల ఎంపికలు, సైన్స్ మేళ నవంబర్ 6వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో ఉదయం 9 గంటల నుండి నిర్వహించబడును ఈ పోటీల్లో పాల్గొనదలచిన అభ్యర్థుల వయస్సు 15 సంవత్సరాలు నుండి 29 సంవత్సరముల లోపు ఉండవలెనని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామరెడ్డి శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికలో పాల్గొని ప్రథమ స్థానం పొందిన కళాకారులను మరియు సైన్స్ మేళాలో ఎంపిక అయిన వారిని రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుటకు పంపించనున్నట్లు, జిల్లా స్థాయిలో ఎంపిక చేసి ఉత్తమ కళాకారులను జనవరి 12 నుండి 16వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు నంబర్ 3 తేదీలోపు వారి పేరు, పుట్టిన తేదీ, ఆధార్, అడ్రస్, ఫోన్ నెంబర్ మొదలగు వివరాలతో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కార్యాలయం సంప్రదించగలరు, మిగిలిన వివరాల కొరకు 9505423226 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## ఏఐటియుసి మాజీ నేత కోడూరి బాబురావు మృతి

**- నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా.**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ నివాసి బేరియం కెమికల్స్ ఫ్యాక్టరీ ఏఐటియుసి మాజీ నేత కోడూరి బాబురావు గుండెపోటుతో వారి స్వగృహంలో శనివారం మృతి చెందారు. వారి మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ ఏఐటియుసి అగ్ర నాయకులు యూనియన్ కొమరయ్య, కూనంనేని సాంబశివరావు, బరిగెల సాయిలు, బేరియం కెమికల్స్ ఫ్యాక్టరీ ఏఐటీయూసీ మాజీ కార్యదర్శి సారయ్య నాయకత్వంలో బాబురావు కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలలో పాల్గొని హక్కులు సాధించడం జరిగిందని అన్నారు. బాబురావు సతీమణి కోడూరి బుచ్చమ్మ, కుమారులు కోడూరి రమేష్, సురేష్, శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి తెలిపి పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు,సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యుడు బరిగెల భూపేష్, సిపిఐ నాయకులు కుమారి కృష్ణ ,ఎడ్ల రమేష్,బట్టు నరేష్, కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ, పి.కృష్ణ, జి.భరత్, ఎన్.సునీల్, ఎన్.వెంకన్న, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చేతబడి చేశాడని హత్య..

**-నిందితుడి అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు..**
**-పరారీలో మరో ముగ్గురు... ముమ్మర గాలింపు..**

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - చేతబడి చేయడం మూలంగానే తన కొడుకు చనిపోయాడన్న నెపంతో ఓ వృద్ధుడిని గొడ్డలితో నరికి, కర్రలతో దాడి చేసి హత్య చేశారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 22న రాత్రి 11 గంటలకు చుంచుపల్లి మండలం మర్రిగూడెం గ్రామం పెనగడప పంచాయతీకి చెందిన పోడియం రాము కుమారుడు అనారోగ్య కారణాల వల్ల చనిపోయాడు. దానికి కారణం అదే గ్రామానికి చెందిన పద్దం నందయ్య(65) చేతబడి మంత్రాలు చేయడం వల్ల చనిపోయాడనే నెపంతో కక్ష కట్టి పోడియం రాముతో పాటు తాపర్ల వెంకటేష్, అనిల్, ఉంగయ్య అనే నిందితులు మృతుడి ఇంటి ఆవరణలోకి చొరబడి కర్రలతో, గొడ్డలితో కొట్టి పద్దం నందయ్య ను హత్య చేశారు. అనంతరం మృతుని శవాన్ని తీసుకొని వెళ్లి తెల్ల వాగులో పడేశారు. ఈ ఘటనపై పెద్దం గౌతమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వీరిలో ప్రధాన నిందితుడు అయిన తాపర్ల వెంకటేష్ ను కొత్తగూడెం డీఎస్పీ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ఒక గొడ్డలి, మూడు కర్రలను స్వాధీనం చేసుకోని రిమాండ్ కు తరలించడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) - మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలోని కాకా శ్రీనివాసరావు వరలక్ష్మి దంపతుల కుమార్తె లయ రవికుమార్‌ల వివాహ మహోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి,ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన జంటకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొయ్యల అచ్యుతారావు, మాల మహానాడు సంఘం నాయకులు బొజ్జా రమేష్, యువ నాయకుడు బొల్లి కొండ ప్రభాకర్, మాజీ సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు నేస్తం అవార్డు అందుకోనున్న రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ నేడు రైతు నేస్తం అవార్డును స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా నేడు అందుకోనున్నారు.స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో నైపుణ్యంతో రాణిస్తున్న పలువురిని గుర్తించి అవార్డులను అందివ్వటం జరుగుతుంది. ఈ క్రమంలోనే పామ్ ఆయిల్ రైతుల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం పాటుపడుతున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ సేవలను గుర్తించిన స్వర్ణ భారతి ట్రస్ట్ ఆలపాటికి రైతు నేస్తం అవార్డు ద్వారా ప్రత్యేక గౌరవాన్ని అందించనుంది. పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారం కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పలుమార్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ని కలసి సమస్యల పరిష్కారం కోసం మంత్రి తుమ్మల తో పాటు ఆలుపాటి చేసిన కృషి ని గుర్తించిన స్వర్ణ భారతి ట్రస్ట్ రైతు నేస్తం అవార్డుతో పాటు ఘన సన్మానం నిర్వహించనుంది. ఈ దిశలోనే నేడు రాష్ట్ర రైతు సంఘం నాయకుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ రైతు నేస్తం అవార్డును అందుకోవటం పట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డిస్ట్రిక్ట్ లెవెల్ సెలక్షన్ ట్రైల్స్ విజేతలకు శుభాకాంక్షలు... కూనంనేని



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ సెలక్షన్ ట్రైల్స్‌లో వివిధ విభాగల్లో గెలుపొందిన క్రీడాకారులకు కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అభినందనలు తెలిపారు. భద్రాద్రి జిల్లా అన్ని క్రీడలకు పుట్టినిల్లు. సైక్లింగ్‌లో కూడా జిల్లాకి మంచి పేరు తేవాలని.ఇది మొదటి అడుగు అని ఇదే విదంగా భద్రాద్రి జిల్లా పేరుని రాష్ట్ర ,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని క్రీడాకారులను ఉదేశించి మాట్లాడం జరిగింది.క్రీడాకారులకి ఎలాంటి సమస్యలు వున్నా, క్రీడాలకు సంబందించిన ఎలాంటి అవసరం ఉన్న సరే ముందు ఉండి ఆ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి డిస్ట్రిక్ట్ సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు,సెక్రటరీ వి.వి.జి. కృష్ణ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుట్ట శంకరయ్య, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యూగేందర్ రెడ్డి, ఈసీ మెంబెర్ వైవీ రావు,, పి. వి. వి. సత్యనారాయణ సీనియర్ సైక్లింగ్ కోచ్,సీనియర్ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

# అక్రమ ఇసుక తరలింపు వద్ద కొట్లాట

– ట్రాక్టర్ ను అడ్డగించిన గ్రామస్తులు





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆ సమీప గ్రామస్తులు అడ్డగించారు. దీనితో అక్కడ ఇసుక రవాణాదారులు, గ్రామస్తులకు గొడవకు దారితీసింది. ఈ సంఘటన టేకులపల్లి మండలం సంపత్ నగర్ గ్రామ సమీపంలోని పాలవాగు వద్ద శనివారం చోటు చేసుకుంది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తులు ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తుండగా శుక్రవారం ట్రాక్టర్ వాగులో కూరుకు పోయింది. ఆ తర్వాత మళ్ళీ కొందరు ట్రాక్టర్లో ఇసుక తీసుకెళ్లేందుకు రాగా గ్రామస్తులు అడ్డుకున్నారు. దానితో అక్కడ ట్రాక్టర్ యజమాని, గ్రామస్తుల మధ్య తోపులాట జరిగింది. తమ ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేయనీయమని గ్రామస్తులు ఖరాకండిగా తెలిపి మాటా మాటా పెరిగింది. దీనితో ఇరువర్గాలు బోడు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిసింది. వాస్తవంగా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుకాసురులు ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉండటం విశేషం.

## గుర్తింపు సంఘం కృషి ఫలితంగా ట్రాన్స్ఫర్ ఆర్డర్లకు మోక్షం

–ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వెల్లడి

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)–సింగరేణిలో ఉన్న ట్రాన్స్ఫర్ పాలసీని మార్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) పలు మార్లు యాజమాన్యంతో చర్చించి ఒప్పించి కార్మికుల వ్యక్తి గత, మ్యూచ్వల్, స్పౌస్, హెల్త్ గ్రౌండ్ ప్రాతిపదికన 114 మందికి ట్రాన్స్ఫర్ ఉత్తర్వులు ఇప్పించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో కార్మికులు ఎవరైతే పని చేస్తున్న ప్రదేశంలో3 సం. ల సర్వీస్ ఉండి ఖాళీ ఉన్న ప్రాంతానికి ట్రాన్స్ఫర్ కోరుకున్న వారికి, మ్యూచ్వల్ ట్రాన్సఫర్ పెట్టుకున్న వారికి, స్పౌస్కేస్లో ఖాళీలను బట్టి, అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖాళీలు ఉన్న ప్రాంతానికి ట్రాన్స్ఫర్ కోరిన వారికి శనివారం సింగరేణి యాజమాన్యం ట్రాన్సఫర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్ఫర్ పాలసీలో మ్యూచ్వల్ ట్రాన్సఫర్కి కూడ మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధన ఉండేదని, ప్రస్తుతానికి మూచ్యువల్ ట్రాన్స్ఫర్ పై 3 సంవత్స రాల నిబంధనను, స్పౌస్ కేసు ఖాళీల ప్రాతిపదికన వీటిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించి, వారికి కూడా ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా డైరెక్ట్ ట్రాన్స్ఫర్స్ మూడు సంవత్సరాలు దాటిన వారికి ఖాళీల ప్రాతిపదికన వారికి కూడ ట్రాన్సఫర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ట్రాన్సఫర్ ఆర్డర్లు ఏఐటీయూసీ కృషి ఫలితంగా విడుదల అయినాయని ఆయన పేర్కొన్నారు.



## సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కలిగియుండాలి

-జి ఎం దుర్గం రాంచందర్



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఐటి సెల్ విభాగం ఆదేశం మేరకు సింగరేణి యాజమాన్యం శనివారం మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పవర్ పాయింట్ ప్రీసెంటేషన్ ద్వారా ఏరియాలో పని చేస్తున్న సంబంధిత సిబ్బందికి , అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఏరియా జి ఎం ముఖ్య మాట్లాడుతూ నేడు సైబర్ నేరగాళ్ళు ఎంతటి మోసాలకు పాలుపడుతున్నారో మనమందరం ప్రతి రోజు వివిధ మాధ్యమాల ద్వారా తెలుసుకుంటూనే ఉన్నామని.. స్మార్ట బారిన పడకుండా ఉండేందుకు సైబర్ హైజెనిక్ తప్పనిసరిగా పాటించాలన్నారు. అందుకు గాను సైబర్ సెక్యూరిటీ చర్యలను పటిష్టంగా చేబట్టాలని.. సంస్థల డేటా బేస్ లను లక్ష్యంగా చేసుకొని మోసగాళ్ళు నిధులు లేదా డేటాను దొంగలించే ప్రయత్నం చేయకుండా సైబర్ భద్రత వ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అనంతరం కార్యక్రమంలో కార్పొరేట్ నుంచి వచ్చిన డిజిఎం(ఐటి) ఎం. శ్రీనివాస రావు, డివై సీఐ ఎస్ఓ, మేనేజర్ (ఐటి) డి.ఎస్. నానా ఫడ్నవిస్ అధికారులకు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రీసెంటేషన్ ద్వారా వివరిస్తూ... హానికరమైన సైబర్ కార్యకలాపాలు ప్రజల భద్రతకు, మన జాతీయ, ఆర్థిక భద్రతకు ముప్పు కలిగిస్తాయని.. సైబర్ క్రైమ్, లేదా కంప్యూటర్–ఆధారిత నేరం, ఇది కంప్యూటర్, నెట్వర్క్తో కూడిన నేరం. కంప్యూటర్ నేరం వ్యవహారంలో ఉపయోగించబడి ఉండవచ్చని లేదా అది లక్ష్యంగా ఉండవచ్చని ఇంటర్నెట్ ఆధారంగా జరిగే వ్యక్తిగత, ఆర్థిక, భద్రత పరమైన నేరాలను సైబర్ నేరాలు అంటారని వివరించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ , ఏఎస్ఓ వెంకట రామా రావు, ప్రాజెక్ట్ అధికారి పీకేఓసి వీరభద్ర రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ మణుగూరు ఓసి ఈ. శ్రీనివాస్, ఏజిఎం(ఐఈడి) సిహెచ్ రాంబాబు, డిజిఎం(పర్సనల్)ఎస్ రమేశ్ , డిజిఎం (ఫైనాన్స్) అనురాధా, డిజిఎం (కేసిహెచ్పి) మధన్ నాయక్ ,డివై.సిఎంఓ జ్యోతిర్మయి, క్వాలిటీ హెచ్డి నాగరమేష్, ఇతర ఉన్నత అధికారులు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఐటి మేనేజర్ సాయిల సురేశ్ , మేనేజ్మెంట్ ట్రైనీ(ఐటి) సిహెచ్. శ్రీకర్ తేజ, తదితర అధికారులు, మినిస్టియల్ స్టాఫ్, పిఏ టు జిఎం రాంబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రెవిన్యూ భూమిని పరిశీలించిన ఎఫ్డిఓ యు కోటేశ్వరరావు





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం రాజారావుపేట నుండి ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కేసుపల్లి,బురద రాఘవాపురం వరకు నిర్మిస్తున్నారు.రహదారి నిర్మాణంలో కొంతమేర అటవీ ప్రాంత పరిధిలో ఉండడంతో అటవీశాఖ అధికారులు అభ్యంతరం తెలిపారు. రోడ్డు నిర్మాణంలో కోల్పోతున్న ఫారెస్ట్ భూమికి ప్రత్యామ్నాయంగా రెవిన్యూ శాఖకు చెందిన సర్వే నెంబర్ 250 లో 9 ఎకరాల భూమిని ఫారెస్ట్ శాఖకు అప్పగించేందుకు సర్వే నిర్వహించారు. రెవెన్యూ శాఖకు చెందిన భూమిని శనివారం క్షేత్రస్థాయిలో ఎఫ్డిఓ కోటేశ్వరరావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు చెందిన ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ శాఖకు కేటాయిస్తూ అధికారులు కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. కలెక్టర్ ఉత్తర్వులు వెలువడిన అనంతరం అటవి శాఖ ఆ భూమిని స్వాధీనం చేసుకుంటుందని ఎఫ్డిఓ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో జి ప్రసాదరావు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ ఆదినారాయణ, పంచాయతీ రాజ్ వర్క్ ఇనిస్పెక్టర్ శ్రీనివాస్, రెవిన్యూ సర్వేయర్ ప్రవీణ్, ఎఫ్బిఓ నరసింహారావు, రెవిన్యూ సిబ్బంది బహార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటికి రైతు నేస్తం అవార్డు

–హర్షం వ్యక్తం చేసిన మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి..



దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) – రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తూ రైతుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ రైతు నేస్తం అవార్డుకు ఎంపికైన పామ్ ఆయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ కు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కేదాసి వెంకట సత్యనారాయణ శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలపాటికి దక్కిన గౌరవం రాష్ట్ర రైతులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే రైతు నేస్తం అవార్డుకు ఎంపిక చేసిన స్వర్ణ భారతి ట్రస్టుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పూజలు

–మొక్కులు సమర్పించిన మహిళా భక్తులు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – మండలంలో శనివారం నాగుల చవితి ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జూలూరుపాడు వేణుగోపాలస్వామి ఆలయం, కాకర్ల పాలగుట్టపై ఉన్న నాగేంద్రుని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు. నాగుల చవితి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

